గారము	గారవము,గారాము,గారాబు,గారాబము	ప్రేమ
ఖుర.	గారె	ఘారిక
ఖేట‹	గార్గ్యము	గర్గునిసంతతి
—ు	గాలాము	చేఁపలనుబట్టుసాధనము
ᐢ పిలు	గాసిల్లు	బాధపడు
గింజె	గిజేరు	బీజము
గింటన	డింటెన	గిరిపర్ణి
గింజులు	గింజ్లు	ఒకతెగచెంబులు
గిటక	గిట్ట గిడ్డ గిటుక	పొట్టివాఁడు పొట్టిది
గిడుగు	గొడుగు,గొడువు	ఛత్రము
గిజ్జిగాఁడు	గిజిగాఁడు	బంగారుపిచ్చుక
గిత్త	గిబ్బ	వృషభము
	గిల్లి	[మింగుట
గిరిశుఁడు	గిరీశుఁడు	శివుఁడు
గిలిగింత	గిలిగిలింత చెక్కిలిగింత చక్కిలిగిలి	తాఁకినవ్వించుట
గిలిగిలిచెట్టు	గిలిగింతచెట్టు,గిలిగిచ్చెచెట్టు,గిలకచెట్టు	ఘంటారవవృక్షము
గిలితము	గళితము	మింగఁబడినయన్న

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
గీర్వాణులు	గిర్వాణులు	దేవతలు
గీష్పతి	గీర్పతి గీఃపతి	బ్రహ్మ బృహస్పతి
గుంటగలగర	గుంటకలగర,కలగర గుంటగలిజేరు	మందాకు మొక్క[స
గుండులు	గుండ్లు	లోహాదులగుండ్రనివి
గుంఫము	గుంఫనము	కూర్పుట గ్రంథరచనము
గుగ్గులము	గుగ్గులువు	గుగ్గిలపుఁజెట్టు
గుచ్ఛము	గుత్సము	32 సరములదండ
గుచ్ఛము	గుచ్ఛకము గుత్సము, గుత్సకము, గుంఫము గుళుచ్ఛము గుళుత్సము, గుళుత్సకము	పుచ్ఛ పూగుత్తి
గుజగుజలాడు	గుజగుజవోవు గుజగుజలుపోవు	సంకటపడు
గుజరాతి	గుజరాతి గుజరి	ఘూర్జరము
గుడము	గూడము	బెల్లము
గుడారము	గుడారు,గూడారము గూడారు, గుండారము	డేరా
గుడి	గుడుసు,గాలిగుడి గుడిచుట్టు	పరివేషము
గుడిసి	గుడిసె గుడుసు	ఆకుటిల్లు
గుడూచి	గుళూచి	తిప్పతీఁగె
గుడ్డము	గుడ్డాము	చేనుతునక
గుడ్లగూబ	గుబ గూబ,గ్రుడ్లగూబ గుడ్లగుబ్బలి	ఘూకము
గుణము	గూణము	సత్వాదులు వన్నె నారి సుంకము
గుణుఁడు	గూణుఁడు	భీముఁడు
గుత్త	గుత్తగ,గుత్తవ	ఇజారా
గుత్తి	గుది గొత్తు	గుచ్ఛము
గుదియ	గుదె,గుదికఱ్ఱ,గుదిగఱ్ఱ	గద
గునపము	గుదపము	పలుగు
గునుకు	గునుకుడు,గునుగుడు,గునక	చిన్నపరుగు
గుముదు	గుమ్మడు	కుముదికము
గుమ్మడులు	గుమ్మడిలు గుమ్మళ్లు	కూశ్మాండములు
గుబురు	గుమురు గుమి,గమి గుంపు	సమూహము
గురణము	గూరణము	ఉద్యోగము
గురిగి	[గురిగ గురియ	చిన్నపిడత
గురిజే	గురిగింజే గురివెంద గురువెంద	గురివింద
గురు	గురుపోతు,గొఱపోతు గోవ	గవయమృగము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
గుఱక	గుఱక, గుఱు గుఱ్ఱు	నిద్రచప్పుడు
గుఱుతు	గుఱ్ఱు, గురుతు గుర్తు గుఱితి	ఆనవాలు
గుఱ్ఱము	గుఱము	అశ్వము
గుల్ఫము	గుల్భము గుడ్ఫము, గుడ్బము	చీలమండ
గువాకము	గూవాకము	పోఁకచెట్టు
గువ్వగుత్తి	గువ్వగుత్తిక గువ్వగుత్తుక, గుత్తికగువ్వ	కపోతాంఘ్రి
గూటము	గూటాము	ఒకపనిముట్టు
గూడెము	గోడెము గోడము గుడెము	హీనజనులపల్లె
గెలుపు	గెల్పు గెలివిడి గెల్విడి, గెలుపము	జయము
గేస్తు	గేస్తుఁడు	గృహస్థు
గొంగడి	గొంగళి	కంబళి
గొంటులు	గొంట్లు	కుచ్చితులు
గొండ్లెము	గొండెము గొళ్లెము, గొళ్ళెము	తలుపుచిలుకు
గొంతి	గోఁతి	స్త్రీ
గొంతు	గొంతుక	కంఠము
గొజ్జఁగ	గొజ్జెఁగ గొజ్జఁగి గోజఁగి, గొజింగి	పెద్దచేమంతి
గొట్టియ	గొట్టె	రేగుచెట్టు
గొడుగ	గొణగ	ఎడికోలలేని నాఁగలిద్రు
గొడఁగు	గొణుఁగు	మాటతెలియకుండఁబలు
గొరవంక	గోరువంక, గోర్వంక, గోరింక, గోరిక గోరక గొరవక, గొరంకి గొరువంక గోర గోరంక గోరఁకి గోరెంక	శారిక
గొడిజె	గొల్లెన	డేరా
గొరిసె	గొరిజె, గొరిజియ గొరిజె	గిట్ట
గొఱియ	గొఱ్ఱియ, గొఱ్ఱె, గొఱె	ఏడకము
గొలక	గొల్ల, గోల	కలధ్వని
గొల్లఁడు	గొల్లవాఁడు, గొల్ల	గోపాలకుఁడు
గోఁటులు	గోంట్లు	ముంజేతియొకనగ
గోణము	గోణాము, గోవణము	గోఁచి
గోతము	గోతాము	జనపనారసంచి
గోద	గోదావరి	ఒకనది
గోధిక	గుధిక	నీటియుడుము
గోనసము	గోనాసము	కొండచిలువ
గోనియ	గోనె గోనెసంచి	గోనె
గోము	గోఁగు	ఒకజాతినారచెట్టు
గోపము	గోసము	బోళము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
గోపుఁడు	గోపాలుఁడు	గొల్లవాఁడు
గోమంతుఁడు	గోమీనుఁడు	గోకర్త
గోరఁట	గోరంట	కురంటకము
గోరులు	గోర్లు	నఖములు
గోరువు	గోవాయి	గద్ది
గోరోచనము	గోరోజనము గోఁజెము గోరజెము	గోరోచనము
గోలీఢము	గోలిహము	మొక్కపుఁజెట్టు
గోలెము	గోలియము	మట్టికడవ
గోశాల	గోశాలము	ఆవులచావిడి
గోష్ఠము	గాష్ఠము	పసులదొడ్డి
గోష్ఠీనము	గాష్ఠీనము	పూర్వపుఁబసులదొడ్డి
గోసు	గోసనము	ఘోషము
గాధారము	గాధేరము, గాధేయము	ఉడుముపిల్ల
గ్రంథనము	గ్రథనము,	పూలుగ్రుచ్చుట చంపూప్రబంధరచన
గ్రథితము	గ్రంథితము, గ్రంథము	కూర్పఁబడినది
గ్రస్తము	గ్లస్తము	తినఁబడినది
గ్రహము	గ్రాహము	పుచ్చికొనట
గ్రామణ	గ్రామణి	నీలిచెట్టు
గ్రైవేయను	గ్రైవేయకము	మెడసొమ్ము
గ్లానుఁడు	గ్లాస్నుఁడు, గ్లాస్నువు	రోగికృశించినవాఁడు

ఘ

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ఘంటాపాటలము	ఘంటాపాటలి	మొక్కప్రజెట్టు
ఘటము	ఘటి	కడవ
ఘటిక	ఘటి	గడియ
ఘనము	ఘనాఘనము	మేఘము
ఘర్ఘకము	ఘర్ఘరికము	గుడ్లగూబ
ఘాటికుఁడు	ఘాంటికుఁడు	గంటకొట్టి మేల్కొలుపు [వాఁడు
ఘుటిక	ఘుటము	చీలమండ
ఘూర్ణనము	ఘూర్ణి	గిఱగిఱతిరుగుట
ఘోట	ఘోష	గొట్టెచెట్టు
ఘ్రాణము	ఘ్రాతము	మూర్కొనఁబడినది

చ

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
చంక	చంకిలి, చక్కిలి	బాహుమూలము
చండముండ	చండఘుంటి	పార్వతి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
చెందమామ	చెందురమామ, చెందురుఁడు చెందు	చంద్రుఁడు
చందిరుఁడు	చంద్రుఁడు చంద్రమసుఁడు	చందమామ
చెందువ	చెందువా	ఉల్లెడ
చంద్రభాగ	చంద్రభాగి, చాంద్రభాగ, చాంద్రభాగి	ఒకనది
చంద్రిక	చాంద్రిక చాంద్రిమ, చాంద్రిమి చాంద్రి, చాంద్రి చాంద చాంది చాందిక, చాందిరి	వెన్నెల
చంబుకము	చాబుకము, చబూకము చాబూకము చిబుకము చిబూకము, చీబుకము చీబూకము, చుబుకము	గడ్డము
చెక్కు	చెక్కున	సొగసు
చక్రము	వక్రము	వాఁక బుగ్గ
చక్రము	చక్రవాకము	జక్కవపిట్ట
చక్రవర్తి	చక్రవర్తిని, చక్రవర్తము	ఒకకూర
చక్రాంగి	శక్రాంగి	కటుకరోహిణి
చటకము	చటాకము	మగపిచ్చుక
చటువు	చాటువు	లేనిభక్తిచేఁబొగడుట
చెట్టుపలు	చెట్టుకలు	తొక్కలు
చణప్రష్ఠి	చణకప్రష్ఠి	ఉమ్మెత్తకర్లిచెట్టు
చెతికిలఁబడు	చెదికిలఁబడు, చెతికిలు, చెదికిలు చతుకుపడు	కూలఁబడు
చతురుఁడు	చాతురుడు	నేర్పరి
చతురాతము	చాతుర్జాతము	ఏలకులు లవంగాలు ఆకుపత్రి నాగకేసరాలు
చతుర్థము	చరమము, చతుష్టయము	నాల్గు
చతుశ్శాల	చతుశ్శాలము	నాలుగిండ్లకూటమి
చెను	చెన్ను	స్తనము
చపటము	చపేటము	వ్రేళ్లుచాఁచినయరచేయి
చపలము	చాపలము	వేగము
చపిటములు	చపుటములు, చిపిటములు చిప్పటములు	అటుకులు
చెప్పిడి	చెప్పన, చప్పి	ఏరుచియులేకుండుట
చెప్పుడు	చెప్పు	ధ్వని
చమరము	చమరి	పూవులగుత్తి
చమసము	చమసి	సోమపానయోగ్యపాత్ర
చరము	చరాచరము	జంతువర్గము
చెరలాట	చెరలాటము, చెర్లాట, చెర్లాటము	క్రీడ
చరితము	చరిత్రము, చారిత్రము, చరిత, చరిత్ర	నడవడి, కథ [నిర్భాంత
చర్చిక్యము	చార్చిక్యము	గంధముమొదలయినవా

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
చలనము	చాలనము	భయము
చెలపకారి	చెలపాది చెలమరి	మాత్సర్యశీలుఁడు
చలము	చంచలము	కదలునది
చలి	చాలి	ఒకవిధమగు నాట్యము
చలి	చలిమిరి	శీతగుణము
చల్లడము	చల్లాడము చలాడము	మట్రిలాగు
చల్లపందిలి	చలిపందిలి	పానీయశాల
చవి	చవురు	రసము
చవిక	చవికె,చవిరె,చవకము	చతుష్కము
చవితి	చవుతి	చతుర్థి
చవుడు	చౌడు చవదు,చగడ,చీగుడు	ఉప్పుమన్ను
చవ్యము	చవికము చవిక	సేవ్యమనుదినుసు
చాండాలుఁడు	చండాలుఁడు	మాలవాఁడు
చాండిక	చండిక చండి	గౌరి
చాకలవాఁడు	చాకలి,చాకి	బట్టలుదుకువాఁడు
చాఁగురె	చాఁగురే	అమ్మయ్యో
చాడికోరు	చాడీకోరు,చాడీగొట్టు	పిశునుఁడు
చాతురి	చాతుర్యము	నేర్పు
చాన	చౌన	స్త్రీ
చామ	చామన	ఒకమాదిరిదేహచ్ఛాయ
చామర	చామరము, చమరము	సురటి
చాముండి	చాముండ	ఒకమాతృక
చార	చారిక	పులివన్నె [రుగువాఁడు
చారుఁడు	చరుఁడు,చారణుఁడు	హర్కార్లు,దిక్కులఁది
చాషము	చాసము	పాలపిట్ట
చికిని	చికినము	చాయవక్క
చికురములు	చకురములు,చిహురములు	ముంగురులు
చిక్కంటు	చిక్కంటె చిక్కోల	దువ్వెన
చిగురు	చివురు	పల్లవము
చిచ్చుబు	చిచ్చుబు	అగ్నిమయము
చిచ్చికుఁడు	చికిత్సకుఁడు	వైద్యుఁడు
చిటికి	చిటికిరింత	త్రుటితము
చిటి	చిట్టి	చిన్న
చిటికెనవ్రేలు	చిటివ్రేలు	కనిష్ఠిక
చిట్లుకట్టెయు	చిట్లకట్టె,చెట్లకట్టె	అతికోపి
చిత	చితి చిత్య	పాద

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
చితము	చితి	వ్యాపించినది
చిత్ర	చిత్త	ఒకనక్షత్రము
చిత్రి	ఉపచిత్ర	ఎలికచెవిచెట్టు
చిద	చిత	సరళదేవదారుచెట్టు
చిదురలు	చిదురుపలు చిదురుపలు చిదుగ్గలు	తునుకలు,నలుసులు
చిన	చిన్న	కొద్ది
చినుగు	చిరుగు	వస్త్రాదులుఛిన్నమగు
చిన్నారి	చిన్నరి పాన్నారి పొన్నరి చిన్నారి,పొన్నారి	ముద్దుగులుకునది
చిన్నె	చిన్నియ	విలాసము,గుఱుతు
చిప్ప	చిప్పర	ఒకగడ్డి
చిప్పకూఁకటి	కూఁకటి	కాకిరెక్క
చిమిట	చిమ్మట చిమట,చిమ్మట	ఝిల్లిక మంగలిపని
చిరత్నము	చిరంతనము	మునుపటిది
చిరాయువు	సిరాయుస్సు	బూరుగచెట్టు
చిరిచిమము	చిరిచిఁతము, చిలిచిమము చిలీచిమము చిలీచీమము	క్రాలుకసువునదిరుగు చేఁప
చిరునగవు	చిన్నగవు,చిర్నవ్వు,చిఱునవ్వు	మందస్మితము
చిఱుత	చిఱుతుక,చిఱ్ఱి,చిఱు	చిన్నది
చిఱుత	చిఱుతపులి చిఱుపులి,చిఱుతగండు	సివంగి
చిఱుదిండి	చిఱుదోడ	చలితిండి
చిఱునామా	చిరునామా	పైవిలాసము
చిలుక	చిల్క	శుకము
చిలుకుట	చిలుకుడు	చల్లచేయుట
చిల్ల	చీల	శల్యము,సెల
చిల్లపెంకు	చిల్లపెంచు	కుండపెంకు
చిల్లాడము	చిల్లాణము,చెల్లాణము	మొలవంకభేదము [డు
చిల్లుఁడు	మల్లుఁడు	తడిసినకన్నులుగలవాఁ
చివక	చిన్క	చిన్నకొమ్మ
చివంగి	చిన్వంగి సివంగి సివ్వంగి	తరక్షువు
చీకురాయి,	చీకురువాయి చివుక,చివుకపిట్ట చీకువాయి,జీవుక	కబ్బిలము [గలజింక
చీనము	చీని	30 అంగుళాలపొడవు
చీనము	చీనాము,సేనము	ప్రావణము
చీఁపురు	చీఁపురుకట్ట,చీఁకిలి	సమ్మార్జని
చీముక	చిరుక,ఝిరుకి చీరి	చిమట

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
చీర	చీర	స్త్రీవస్త్రము
చీవరము	చీవము చీరము,చివరము	యతులకాటి
చుఁడు	చుఁడీ సుఁడి,సుండీ	నిశ్చయార్థకము
చెంగు	చెంగు	కుచ్చెల
చెంచు	చుంచు	చిట్టెలుక
చుక్కబొట్టు	చుక్క బొట్టు	తిలకము
చుట్టము	చుట్ట	బంధువు
చుక్రిక	చుక్క	పులిచింత
చుప్పనక	చుప్పనాక,చుప్పనాతి	శూర్పణఖ
చురి	చురియ చుర,చురకత్తి చూర చూర కత్తి చూరి,చూరీ	కటారి
చులకరి	చులుకరి చులుకటీఁడు	శూరుఁడు
చులక	చవుక,చౌక	తేలిక
చులుకన	చుల్కన,చులుకపాటు,చుల్కపాటు	లాఘవము
చివర	చివ్వ,చివర చివ్వ	రెమ్మ
చూచుకము	చూచివు	చనుమొన [ట్టు
చూడము	చూండ	మగవానిసిగ, సెమలిజు
చూపఱ	చూపఱు చూపఱులు	చూచువారు
చూపు	చూడ్కి,చూడికి,చూట్కి	దృష్టి
చెందిరము	చెంద్రము చెందిరిక చెంద్రిక,చెంద్రిమము చెంద్రము,చెందురము	సిందురము
చెక్కు	చెక్కిలి, చెక్కు	కపోలము
చెడిపె	చెడిప	అంకులాడి
చెడ్డ	చెట్ట	అశుభము
చెద	చెదలు	తెల్లచీమలు [క్యర్థము
చెనటి	చెన్నటి	కుచ్ఛితము, అల్పము
చెన్నఁగి	చెనఁగి	పొట్టికొబ్బరిచెట్టు, ఒకసస్యము
చెప్పుడు	చెపుడు	తెలియఁబలుకుఁడు
చెమట	చెమ్మట, చెమర	స్వేదము
చెయి	చెయ్యి,చేయి,చే	హస్తము
చెయిదము	చెయిది చెయ్ది చెయువు, చెయ్వు	పని
చెయువులు	చెయ్వులు చెయువులు	పనులు
చెరివె	చెరవము చెరవ,చెర్వము చెర్వి	ఒకపాత్ర
చెఱుచు	చెఱుచు	చెడఁజేయు
చెలి	చెలికాఁడు,చెలిమరి,చెలువుఁడు	హితుఁడు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
చెలి	చెలికత్తె చెలికత్తియ, చెలిమికత్తె	మిత్రురాలు
చెలిమి	చెల్మి చెలికారము	మైత్రి
చెలియలు	చెల్లియలు, చెల్లెలు, చెల్లె చెలెలు	చినసోదరి
చెలువు	చెలువము, చెల్వు	సొగసు
చెల్లచెదరు	చెల్లాచెదరు	యథాయిద
చేకుఱు	చేకూఱు చేకూరు, చేకూడు	లభించు
చేగ	చేవ	శక్తి
చేట	చేటి	దాసి
చేటు	చేట్పాటు, చేడి చేడిది	కీడు
చేడియ	చేడె	పనికత్తె
చేఁతరాసి	చేఁతలాపి	ఖురసి
చేరువ	చేరువు, చేరుబడి చేరుగడ	దగ్గఱ
చేలము	చేలి	వస్త్రము
చోకాయి	చొక్కాయి చొక్కా చోలా, చోకాయ చొక్కాయ చోకా చోగా	ఒకకంచుకము
చొక్కము	చొక్కటము చొక్కడము చోకాటము చోకారము చొక చోకా చొక్క, చొక్కా చొక్కాటము, చొక్కారము చొక్కతరము	సొగసయినది
చోఱ	చోఱ	ఒక చేఁప, బాలుఁడు
చోద	చోద్యు, చోదుము	కష్టము
చోదము	చోచము	లవంగము
చోరుఁడు	చొరుఁడు	దొంగ
చోళము	చోడము	రవిక ఒక దేశము
చైత్రము	చైత్రికము	ఒకమాసము
చైదము	చైది	పని
చౌకము	చవుకము, చౌకళింత, చౌకళము, చౌకళింత, చౌకళింపు	అశ్వగతివిశేషము
చౌరిక	చౌర్యము	దొంగతనము

ఛ

ఛందము	ఛందస్సు	అభిప్రాయము
ఛగలాండి	ఛగలాంత్రి	బొద్దికూర
ఛదము	ఛదనము	ఆకు
ఛది	ఛదిస్సు	ఇంటికప్పు
ఛన్నము	ఛాదితము	కప్పఁబడినది
ఛర్దనము	ఛర్ది	వాంతి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ఛేకము	సేకము	పెంపుడుజంతువు
ఛ్వాతుఁడు	శాతుఁడు	చిక్కినవాఁడు

జ

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
జంకు	జంకెన, జంకౌ	భయము [వి. క
జంఘాకరికుఁడు	జంఘాకారికుఁడు జాంఘికుఁడు	త్వరగనడచు వార్తాహ
జంట	దంట	నోఁడు
జంటి	జంటీ	సరిగపట్టె
జంప	జేగజంప	ఝల్లరి
జంబ	జంబు జమ్మ జివి	జమ్మిచెట్టు
జంబువు	జాంబవము	నేరేడుచెట్టు
జంబువు	జంబుకము, జంబూకము, జాంబుకము	నక్క
జంభము	జంబీరము, జంభీరము, జంఫలము	నిమ్మచెట్టు
జక్కవ	జేక్కవ	చక్రవాకపక్షి
జగత్తు	జగతి, జగము	లోకము
జగత్తు	జగత్ప్రాణము	వాయువు
జగిలి	జగిలి	అరుగు
జఘన్యము	జఘన్యకము	చివరది
జట	జటిల	జటామాంసి
జటాయువు	జటాయుస్సు	ఒకపక్షి
జటి	జటిసము	జువ్విచెట్టు
జటులము	జడులము	పుట్టుమచ్చ
జఠరము	జరరము	కఠినవస్తువు కడుపు
జడము	జలము	ఉదకము
జతను	జతనము జేతన	యత్నము
జతు	జతూక జమాక	చివుకు, కోరింద చెట్టు
జతుక	జతుకము, జతూకము జతువు	లక్క
జతుకృత్తు	జంతుకృత్తు	చక్రవర్తికూర
జనము	జేనుము	నారచెట్టు
జనయిత్రి	జనిత్రి	తల్లి
జని	జనని	కోరిందచెట్టు
జని	జన్మ జన్మము జనుస్సు, జననము	పుట్టుట
జన్నిదము	జందియము, జందెము	యజ్ఞోపవీతము
జన్నె	జన్నము	దేవతార్పితము
జపము	జాపము	తమ వేదమునుజదువుట
జమిడి	జమిలి	జంట
జమిలిక	జేమలిగ, జమలిక జమళిక, జమిడిక	ఒకచర్మవాద్యము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
జముకన	జముకాళము జముకాణము	తొంగచకంబళి
జముదాడి	జంబాడి జంబాళి	నిడుపరుముగలకత్తి
జయ	జయంతి	తక్కిలిచెట్టు
జయనము	జయనము	గెలుపు
జర	జర్జరము	ముసలితనము
జరగు	జరుగు	నడచు పరగు
జరాయుస్సు	జరాయువు	మావి
జరి	జరీ జరత,జరపోసు జలతారు	బంగరునూలుపోగు
జలూక	జలౌక జలౌకస,జలౌకసము	జెలగ
జల్లి	జల్లెడ	జాలిని
జవనుఁడు	జవుఁడు	త్వరగాఁబోవువాఁడు
జవనిక	యవనిక	తెరగుడ్డ
జవ్వాదు	జవాది జవ్వాది జవాజి,జవ్వాజి జిమవాయి	సంకుమదము
జాంగలి	జాంగులి జాంగులము	విషముదించువిద్య
జాంగలికుఁడు	జాంగులికుఁడు	విషవైద్యుఁడు
జాంబవుఁడు	జాంబవంతుఁడు	భల్లూకపతి
జాగర	జాగరము జాగరణము జాగర్య	మేల్కొని యుండుట
జాగరూకుఁడు	జాగరికుఁడు జాగరిత	మేల్కొనియుండువాఁడు
జాజేము	జాజీము	పాలికలలోనివారు
జాజర	జజ్జర	చినిగిపోయినది
జాజిపత్త్రి	జాజిపత్రి జాపత్త్రి జాపత్రి	జాతిపత్రిక
జాడ	జాదు	ధాతువు
జాణ	జాణఁడు	నేర్పరి
జాతము	జాతి	కులము
జాతర	జాత్ర	గ్రామ దేవతోత్సవము
జాది	జాజి	జాతిపుష్పవృక్షము
జాను	జానువు	సౌందర్యము
జానుగ	జానుగు	చెవి
జానుదఘ్నము	జానుమాత్రము, జానుద్వయసము	మోకాటిలోఁతు
జాపకము	జావకము	పచ్చవఁటిగంధము
జాబాలుఁడు	జావాలుఁడు	కురుమవాఁడు
జాబిలి	జాబిల్లి	చంద్రుఁడు
జామి	యామి	తోఁబుట్టువు కులస్త్రీ
జాయము	జాయువు	మందు
జారు	జఱుగు	పారిపోవు
జాలు	జాలుము,జాలువు జేరుగుడు జాడు,జాడుడు	గళనము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
జాలకుఁడు	జాలికుఁడు	వలవేఁటకాఁడు
జాలరి	జాలగిరి	జలగడుగువాఁడు
జాలు	జాములు	యామములు
జాలె	జాలెము, జాలియ, జాలియము, జాలీయ జాలీయము జాలె జాలెము	వరాలసంచి
జాళువ	జాళువా, జాళ్వా జాలువా	అపరంజి
జింకతాల్పు	జింకతాలుపు జింకతాలుపరి	శివుఁడు, చంద్రుఁడు
జినుఁడు	జీనుఁడు	వృద్ధు
జిబ్బటీ	జిబ్బడాయి	గబ్బిలము
జిలుఁగు	జిల్గు, జిలువ్ర, జిగుఁగు	సూక్ష్మవస్త్రము
జీమూతము	జీవమూతము	మేఘము
జీరము	జీరకము జీరణము	జీలకఱ్ఱ
జీరాడు	జీరియాడు, జిరుకాడు, జిరులాడు	చెంగు నేలఁజీరలు
జీలకఱ్ఱ	జిలకఱ్ఱ జీలకఱ, జిలకఱ్ఱ	జీరకము
జీవంజీవము	జీవంజీవము	చకోరము
జీవనము	జివనము, వనము	నీరు
జీవనీయ	జీవని జీవ జీవంతి	పాలకూర
జీవాతృకుఁడు	జైవాతృకుఁడు	చంద్రుఁడు వైద్యుఁడు ధన్వంతరి, సేద్యగాఁడు
జుంజేము	జుంజాము జుంజాలు	జుంజులుకట్ట
జుంబము	జుంబాము	జృంభణము
జుట్టి	జుత్తి	లాడితెము
జుట్టెనవ్రేలు	జుట్టెనవ్రేలు, జుత్తవవ్రేలు, జుత్తెనవ్రేలు జుట్టనవ్రేలు జుట్టవ్రేలు	అంగుష్ఠము
జుడుఁగు	జేణుఁగు	డాఁగు తొలఁగు
జూదము	జూదెము	ద్యూతము
జూదకాఁడు	జూదరి జూజకాఁడు, జూజరి	పందెకాఁడు
జృంభణము	జృంభము	ఆవులింత
జెముడు	చెముడు	ఒకపొద
జెట్టిపోతు	జెట్టిపోతు, జెట్టి	కోఁడెత్రాఁచు
జెలకట్టె	జెలాకట్టె	డేగ
జేగురు	జేవురు	జాదు ఎఱుపు
జైత్రుఁడు	జేత	గెలుచువాఁడు
జొల్లెము	జోల్లెము	చెంపకొప్పు
జోహారు	జోహారు, జోహారువు జోహారువు	వందనము
జోడఁగి	జోణఁగి	వేఁటకుక్క

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
జోడు	జోడుకోఁడె	మిత్రుఁడు
జోతము	జోతాము	ద్యోతము
జోనళములు	జోనాళములు	జొన్నలు
జోసి	జోస్యుఁడు	జ్యోతిష్కుఁడు
జ్యేష్ఠము	జైష్ఠము	ఒకమాసము
జ్యోత్స్న	జోత్స్న, జ్యోత్స్నక జ్యోత్స్నకి	వెన్నెలగలరాత్రి
జ్ఞాపితము	జ్ఞపితము, జ్ఞప్తము	తెలుపఁబడినది

ఝ

ఝరరి	ఝర్ఝరి	ఉడక, డక్క చక్రము
ఝరి	ఝూరి, ఝగము, నిర్ఝరము, ఝలము, ఝూలము	సెలయేఱు
ఝల్లరము	ఝల్లరి ఝాల్లర, ఝల్లరి, ఝాల్లరి, ఝల్లిర	చేఁట గొడుగు, జాలరు
ఝల్లిక	ఝిల్లిక, చిమ్మెట	పూయుట, మలము
ఝాటలము	ఝాటలి	మొక్కపుఁజెట్టు

ట

టంగు	టంగువారు తంగు తంగువారు	గుఱ్ఱపునమ్మువాఁడు
టకటొంకు	గాటోటు, టకటెంకు	కుచ్ఛితుఁడు
టవలి	టక్కు టవలి, టవలిక	మాయ
టెంకాయ	తెంకాయ	కొబ్బరికాయ
టెక్కియము	టెక్కెము టెక్క్యము, టక్కియము టక్కెము	జెండా
టెక్కు	టెకున తెక్కు	ఒయారము
తాణి	తాణియ, తాణె	స్థానము

డ ఢ

డంభము	దంభము డంబము డంబు, డబ్బు డాబు	మాయ
డక్క	డక్కియ, డంక, డక్క, డంకా, డక్క	ఢక్క
డబ్బ	డబ్బా, డబ్బి	అసత్యము
డమామి	డమాయి డమారము డమ్మారము	డిండిమము
డాక	దాక	అటిక
డాఁగిలిమూఁతలు	డాఁగురుమూఁతలు, దాఁగిలిముచ్చులు	పిల్లలయాటలు
డాఁచు	డాఁపు	దాఁగఁజేయు
డిండీరము	దిండీరము భిండీరము	సముద్రపునురుగు
డిగు	దిగు డిగ్గు	అవరోహించు
డుబుడుక్క	బుడుబుడుక్క	ఒక వాద్యము
డులి	దులి ధులి	ఆఁడుతాఁబేలు [లిపెట్టు
డోల	దోల	అందలము, ఉయ్యాల, నీ
డోల	డోలిక, దోల, దోలిక	ఉయ్యాల

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ఢక్క	తక్క	ఢంకా

త

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
తంగేడు	తంగేడు	గోశ్రేణిచెట్టు
తండువు	తండువు తర్డువు,తడ్డువు	తెడ్డు
తండేలు	తండేలు	నావికుడు
తంతువాయుడు	తంతువాయుడు	సాలె
తంతుభము	తుందుభము	హవాయి
తందరీణము	తందూరీణము	వియ్యపుగడుగు
తంద్ర	తంద్రి	కూనుకుపాటు
తంబుఱ	తంబుఱా తంబుర,తంబురా	తుంబురువు
తక్క	తక్కటి	ఇతరము
తక్కడ	తక్కిడ తక్కెడ	కూరనెల్లిచెట్టు
తక్కలి	తక్కలి తక్కాలి, తక్కడి తెక్క, తక్కడే,తెక్కల తక్కేడ తక్కేల	ఒకచెట్టు
తక్కు	టక్కు	అబద్ధము
తక్కోలకము	కోలకము	ఒకచెట్టు
తగరము	తవరము	ఒకలోహము
తగులు	తవులు	పట్టువడు
తగులుడు	తగులుదల తగులుబడి	దేనికైననగువ్యయము
తచ్చనలాడు	తచ్చనసేయు	పరిహసించు
తటము	తటి	తీరము
తటవట	తటమట అటవట వవవవ టవటవ	అబద్ధము, మోసము
తటాకము	తటాగము తెటాగము	చెరువు
తటిత	తటిత్తు, స్తటిత్తు	మెఱుపు
తటుకపాటు	తటకాపాటు	ఆశ్చర్యము
తడగము	తెణగము,తణగాము	ఎద్దుపైనీరుతెచ్చుతోలుసంచి
తతి	తతిక	సమూహము
తత్తరపాటు	తత్తరము తత్తఱ,తత్తఱపాటు,తత్తఱము	సంభ్రమము
తనరు	తనరారు	అతిశయించు
తనరుచు	తనర్చు	తనరజేయు
తనుపు	తన్పు తనివి తన్వి	తృప్తి
తనురుహము	తనూరుహము	రోమము
తనువు	తనుస్సు	శరీరము
తపనుడు	తపానుడు,తాపనుడు	సూర్యుడు
తపస్వి	తాపసుడు	మునీశ్వరుడు
తపస్సు	తపము	సాంతపనము శిశిరము మాఘము ధర్మము

తపింఛము	తాపింఛము	కానుగచెట్టు
తప్పితము	తప్పిదము తప్పు	అపరాధము
తమటము	తమ్మటము	ఒకచర్మవాద్యము [ము
తమరు	తాము తారు	'తాను' నకుబహువచన
తమలము	తమ్మలము తమలము,తమ్ములము	తాంబూలము
తమసుడు	తమ్ముడు	రాహువు
తమస్సు	తమ తెమి	రాత్రి
తమి	తమ తమిస్ర తమిస్రము	రాత్రి చీకటి
తమ్మి	తామర	పద్మము
తమ్ము	తను	తనను
తరకసము	తరకసా	అంబులపొది
తరటి	తారటి	ఒకచెట్టు
తరణి	తరము తెరి	ఓడ
తర్గడి	తరము	ప్రహరాంతరము
తర్వరి	తరవలి తెరవలి	కత్తి
తరక్షుము	తరసువు	పిశంగి
తరుచుట	తరచుట త్రచ్చుట	మథించుట [సుగలస్త్రీ
తరుణి	తలుని	16-30ఏండ్లనడిమి వయ
తరుణుడు	తలునుడు	చిన్నవయసువాడు
తరువాత	తరువాయి	అనంతరము
తర్కము	వితర్కము	ఊహించుట
తర్షితుడు	తృషితుడు	దప్పిగొన్నవాడు
తలపి	తలప	మ్రుదిరినది
తతి	తతి	తరుణము
తతియు	తెరియబడు	సమీపించు
తలకు	తలరు	ఆశ్చర్యము
తలగడ	తలాడ తలాట,తలాడు,తలాపి తలాపు తలయంపి	మెత్త [లు
తలము	తాలము	ఓలము,అరచేయి అరకా
తలవరి	తలారి	ఆరెకు డు
తలవాడి	తలవాడు,తలవాడె	ఇత్త్వాగ్రము
తలిమము	తడిమము	పఱపు శయ్య
తలియ	తళియ,తళిగ,తెలిగ,తెలియ,తెల	కంచము పట్టె
తల్లడపడుచు	తల్లడపడు,తల్లడించు తల్లడిలు తల్లడిల్లు	అటమటించు
తల్లి	తలి	అమ్మ

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
తవలి	టవలి	అబద్ధము
తవిఁద	తవ్వఁద తమిఁద తమిఁదె	రాగిపయిరు
తష్టము	త్వష్టము	చెక్కునకొయ్య
తళుకు	తళుక్కు,తళుకు్కు	కాంతి
తక్షకుఁడు	తక్షుఁడు తక్షానుఁడు,తష్ట తష్టృఁడు	వడ్రంగి
తాగాద	తాగాఁడి,తాగాఁడు,తాగాడు, తాగాడె తాగాణి	నూతిమీఁదికొయ్య
తాఁట	తడప	చెట్టుపైబెరడు
తాడి	తాడు	తాడిచెట్టు
తాదృక్కు	తాదృశము,తాదృక్షము	అటువంటిది
తాఁబేలు	తామేలు	కమఠము
తామరతింపర	తామరతంపము తామరదంపము	అభివృద్ధి
తామసుఁడు	తాపసి	కోపి
తామ్రకర్ణి	తామ్రిపర్ణి	వరుణదిగ్గజముభార్య
తాయిత	తాయిత్తు,తాయెత,తాయెత్తు	తావేజు
తారకాణము	తాకాణ తారుకాణము తార్కాణము తార్కాణ	ఋజువు
తార	తారము	కంటినల్లగుడ్డు
తార	తారక	నక్షత్రము
తారసిలు	తారసిల్లు తారసించు,తారు	సమీపించు
తాలిమి	తాల్మి తాళిక	ఓరుపు
తాలువ	తాలువు	సెలవి
తాళము	తాడము	తాడిచెట్టు
తాళి	తావడము తావళము	దండ
తాళు	తాళుకొను	త్వరపడకయాగు
తావు	టావు	ఇల్లు
తిండీఁడు	తిండికాఁడు	తిండిపోతు
తింత్రిడ	తింత్రిడి,తింత్రిణి,తింత్రిరి,తింతిడి	చింతచెట్టు
తిగ	తిఙ,తీ	మూఁడు
తిగుచు	తివుచు,తిగియు	దించు,లాగు
తితఉవు	తీతఉవు	జల్లెడ
తింత్రిడీకము	తింత్రిణీకము తింతిడీకము	చింతపండు
తిన్న	తిన్నన	చక్కన
తిన్నియ	తిన్నె తీనియ,తీనె	అరుగు, ఇసుకదిన్నె
తిప్పతీఁగ	తిప్పదీఁగ,తీఁగ	సోమిద
తిమితి	తిమితము	తడిసినది

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
తిమిరము	తీమిరము	చీకటి
తిమ్మ	తిమ్మన	శాకు
తిమ్మప్ప	తిమ్మప్పడు	వేంకటేశ్వరుఁడు
తియ్యము	తియ్యన,తీయము,తీయన,తియ్య	మధురము
తిరుగు	తిరుగుడు	సంచరించు
తిరునాళ్ల	తిరునాళ్లు	దేవోత్సవము
తిర్లిక	తిర్వలిక	దీపము
తితిగొట్టు	{ తిత్తిగొట్టు,తితిపగొట్టు తిరిపగొట్టు,తిత్తి తిత్తి }	విడువనివిచ్చగాఁడు
తిలపేజములు	తిలపింజములు	పొల్లునూవులు
తిలిఫ్నము	తిలీఫ్నము	కొండచిలువ
తిల్యము	తైలీనము	నువ్వులు పంచ భూమి
తివాసి	తివాసీ	చిత్రాసనము
తివురు	తివుట	వేగము
తిష్యఫల	తిష్యఫలి	ఉసిరిక చెట్టు
తిష్యము	తైష్యము	పుష్యమీనక్షత్రము
తీంద్రము	తీవ్రము	తీక్ష్ణము
తీఁగ	తీఁగె,తీఁగియ తీవ తీవె తీవియ	లత
తీయ	తీయన	కమ్మఁదనము
తీరుట	తీఱుట	బద్దుపాటొందుట
తీరుపరి	తీర్పరి	తగవరి
తీర్థంకరుఁడు	తీర్థకరుఁడు	బుద్ధదేవుఁడు
తుంటికూర	తూఁటి,తూఁటికూర తూఁడికూర	నీరాకు
తుంటులు	తుంట్లు	తునుకలు
తుండము	తొండము	గజహస్తము
తుండిభుఁడు	తుండిలుఁడు	పొడవైనబొడ్డుగలవాఁడు
తుండు	తుండె తుండెము	శకలము
తుంది	తుందికుఁడు,తుందిలుఁడు,తుందిభుఁడు	బొజ్జగలవాఁడు
తుందుడుకు	దుడుకు	ఔద్ధత్యము
తుంపర	తుప్పర	నీటిచినుకు
తుంబము	తుంబి	సొరచెట్టు
తుటారి	తుటారికత్తియ,తుటారికత్తె	దొంగతనముగలది
తుడుము	తుముకు	ఒకవాద్యము
తుత్థ	తుచ్ఛ	పిన్నయేలకిచెట్టు
తుద	సుద	చివర

తునికను

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
తునియు	తునుఁగు	కోఁతపడు
తునుక	తునక, తునియ	వ్రక్క
తునుమాఁడు	తునుము తున్మాడు, తున్ము	ఖండించు
తుమిక	తుమ్మిక తుమికి తుమ్మికి	తిందుకవృక్షము
తురగము	తురంగము, తురంగమము	గుఱ్ఱము
తురా	తురాయి	ఎలకైసర
తురుము	నుఱుము	పొడిపొడి
తుర్యము	తురీయము	నాల్గవయవస్థ
తురితము	తుఱితము	త్వరితము
తువరము	తూవరము	వగరు
తువరి	తొవరి	భూవిశేషము
తువ్వర	తువర, తుపర	సన్నవాన ధూళి
తుషము	తుసము	తాఁడ్రచెట్టు ఉమక
తూకము	తూకు	పూనిక
తూణ	తూణము తూణి, తూణీరము	అంబులపొది
తూనిగ	తూనీఁగ	తెరయీఁగ
తూనుకోల	తూనికకోల	తరాజుదండె
తూపరాణ	తూపరాణి తూపరాణపుటము, తూపురాణి	తూము నీరుగండి
తూబరము	తుబరము	కొమ్ములులేనియావు
తూబరుఁడు	తుబరుఁడు	పేడుమూతివాఁడు
తూము	తూటు	బిలము
తూర	తూల	ఒకచేఁప
తూరుపాఱ	తూర్పాఱ తూర్పిడి	దూగరపోఁగొట్టు
తూలాడు	తూలియాడు తూలు	చలించు
తూష్ణీకుఁడు	తూష్ణీంశీలుఁడు	మాటాడకుండువాఁడ
తృటము	తృటి	రెప్పపాటుకాలము
తృట్టు	తృషము తర్షము	దప్పి
తృణత	తృణిత	విల్లు
తృణశూన్య	తృణశూన్యము, తృణశూల్య తృణశూల్యము	మల్లెచెట్టు
తృతీయప్రకృతి	తృతీయాప్రకృతి	నపుంసకుఁడు
తెంకి	టెంకి	ఊనికిపట్టు
తెండెప్పలు	తెండేపలు	ఆహారము
తెక్క	టెక్క, తెక్కర	సొగసు
తెగఁబడు	తెగఁబారు, తెగించు తెగు త్రెగు త్రెయ్యు	సాహసించు
తెగులు	తెవులు	రోగము
తెట్టె	తెట్టియ, తెట్టువ, తెట్టె తొట్టి తొట్టువ	నీటిమీఁదిమడ్డి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
తెడ్డు	త్రెడ్డు	తెండువు
తెప్ప	తేప తేపకి	ప్లవము
తెరంగు	తెఱంగు	విధము
తెరవు	తెరంగు తెరకువ, తెరువు తెర్వు తెఱవు	మార్గము
తెలివి	తెలివిడి	బుద్ధి
తెలుంగు	తెనుంగు	ఆంధ్రము
తెలుపు	తెల్ల తెల్లన, తెలి తెల్లి	ధావళ్యము
తెల్లమి	తెల్లము	స్పష్టము
తెల్లవాఱు	తెల్లవాఱి, తెల్లవారుగడ	ప్రభాతము
తెవులుగొను	తెవులువడు, తెగులుగొను తెగులుపడు	రోగపడు
తేజి	తేజీ	గుఱ్ఱము
తేటులు	తేంట్లు	తుమ్మెదలు
తేనుపు	త్రేనుపు త్రేన్పు త్రేంపు	ఉద్గారము
తేనెతొన	తేనెతొల	తేనెపట్టు
తేమ	తెమ్మ	నీటిచల్లదనము
తేలగిలంబడు	తేలగిలు తేలగిల్లు, తేలు	పైకిందేలు
తేలుమొన	తేలుకొండె	ఒకచెట్టు
తొంద	తొందు	పెనుబొజ్జవాండ్లు,
తొగ	తొవ	కలువ
తొగరు	తొవరు	రక్తవర్ణము
తొచ్చియము	తొచ్చెము	తుచ్ఛము
తొట్రుపడు	తొట్రిలు, తొట్రిల్లు తొట్రిల్లు	తడంబడు
తొట్ల	తొట్లియ తొట్లె	ఉయాల
తొడగు	తొడవు	నగ
తొడగిఱి	తొడుగట్టి తొడుగు, తొడుపు తొడ్గు	ముండ్లకంప
తొప్పతిలు	తొప్పదిల్లు, తొప్పలు	ఒరగు
తొరంగు	తొరుంగు	కారు
తొఱట	తొఱ్ఱ	చెట్టుతొఱయ
తొఱలుట	తొరలుట	విడుచుట
తొలక	తొల	చెట్టుపైపట్ట
తొలి	తొల్లి, తొలుత	ముందు
తొలుకారు	తొలుకరి	వర్షారంభసమయము
తొలుకుడు	తలుకుడు	అవసరణము
తొవర	తొగర	వగరు
తొవరి	తొగరి	కందిచెట్టు
తోకము	తుకము, తుచము	స్త్రీపురుషసంతానము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
తోఁటమాలియ	తోఁటమాలె,తోమాలియ తోమాలె	వనపాలకుఁడు
తోడితెచ్చు	తోడితెచ్చు,తోడ్తెచ్చు తోతెచ్చు	తీసికొనివచ్చు
తోఁడేలు	తోఁడేలు	వృకము
తోదనము	తోత్రము	ములుగఱ్ఱ
తోఁబుట్టు	తోడఁబుట్టు,తోఁబుట్టువు,తోడఁబుట్టువు	సోదరి సోదరుఁడు
తోయలి	తొయ్యలి	స్త్రీ
త్యజితవంతము	త్యాజితవంతము	విడిచిపెట్టినది
త్రపుసము	త్రాపుసము	తగరపుబొమ్మ [డె
త్రసరము	తసరము	నూలుమట్టుపంటుపెం
త్రాగు	త్రావు	పానముచేయు
త్రాఁడులు	త్రాడులు త్రాళ్లు	రజ్జువులు
త్రాణము	త్రాతము	రక్షింపఁబడినది
త్రాసు	తరాసు తరాజు	తుల
త్రిఖట్వము	త్రిఖట్వి	మూఁడుమంచాలగుంపు
త్రితక్షము	త్రితక్షి	ముగురువడ్రంగులు
త్రితయము	త్రియము	మూఁడు
త్రివామము	త్రివామి	మూఁటిగుంపు
త్రిఫల	తృఫల,త్రిఫలి	కరకతాడియుసిరికలు
త్రిమ్మరి	త్రిమ్మరీఁడు దిమ్మరి ద్రిమ్మరీఁడు త్రిప్పరి,త్రిమ్మటకాఁడు	తిరుగువాఁడు
త్రిరాజము	త్రిరాజి	ముగురురాజులగుంపు
త్రివృత	త్రివృత్తు	తెల్లతెగడ
త్రిష్టుప్పు	త్రిష్టుప్పు త్రిష్టుభము	11వఛందము [కూటము
త్రిసీమము	త్రిసీమి	మూఁడు పొలిమేరల
త్రుమ్మ	తుమురు త్రమ్మ	దుమారము
త్రేధా	త్రైధము	మూఁడువిధములుగా
త్రైలోక్యము	త్రిలోకి	ముల్లోకాలగుంపు
త్ర్యంబకుఁడు	త్రియంబకుఁడు	శివుఁడు [లు
త్ర్యూషణము	త్రూషణము	శొంఠిపిప్పలిమిర్యము
త్వక్కు	త్వచము	లవంగము
త్వక్సారము	త్వచిసారము	వెదురు
త్వక్షీరము	త్వక్షీర,త్వక్షీరి,తుకాక్షీరి తుగాక్షీరి	తవాక్షీరి
త్వచ	త్వచము,త్వక్కు	చెట్టువార,పట్ట
త్విష	త్విషి	తేజస్సు

ద

దంపేన	దంచేనము,దంచెనము,దెంచేనము	పెద్దపిరంగి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
దండుగ	దండుగ్గ,దఁడుగు,దండువు	జరీమానా,నష్టము
దండె	దండియ	ఒక వాద్యము, పల్లకి బొంగు
దండె	దండెము దండియము	బట్టలారవేసికొనునది
దంపతి	జంపతి	ఆల్మగలు
దక్కు	డక్కు	అధీనమగు
దక్షిణ్యుఁడు	దాక్షిణ్యుఁడు,దాక్షిణేయుఁడు దక్షిణార్హుఁడు	దక్షిణకుయోగ్యుఁడు
దగ్గఱ	దగ్గరించు డగ్గఱ,డగ్గరించు	సమీపించు
దచ్చెవుక	దచ్చి	ఎనిమిది
దట్టి	దట్టీ	ధటిని
దడి	తడిక,తడుక,తడక,తడికె	ఆకులతోఁగట్టుగోడ
దణి	దణియ,దణె దణాయఁడు	సేనాధిపతి [డు
దద్రుణుఁడు	దర్ద్రుణుఁడు	దద్రురోగముగలవాఁ
దధీచి	దధీచుఁడు	ఒకముని
దప్పి	దప్పిక డప్పి	దాహము
దబ్బఱ	డబ్బఱ దబ్బ డబ్బ డబ్బ	అసత్యము
దమనము	దవనము	ఒకసువాసనమూలిక
దయావంతుఁడు	దయాళువు	దయగలవాఁడు
దరదము	దారదము	ఇంగిలీకము
దళకొను	దళముకొను దళగించు	ఎచ్చు
దళము	దడము	సేన
దళవాయి	దళ్వాయి దళవరి	సేనాపతి
దవము	దావము	కాఱుచిచ్చు అడవి అగ్ని,గుల్మము
దవ్వు	దవు ద్వా,దావు	దూరము
దళనము	దంశనము దంసనము	జోదు [డు
దాంతుఁడు	దమితుఁడు	గురుశిక్షితుఁడగుశిష్యుఁ
దాంతి	దమము	బ్రహ్మచర్యాది కష్టము నుసహించుట
దాకలి	దాకల్లు,డాకలి,డాకల్లు,దాయి,డాయి	ఇనుపపనిలోనగునవిచేయున పుడుక్రిందనుండు రాయి
దాక్షము	దాక్షి	దక్షునిసంతతి
దాఁగు	దాఁగుకొను,దాఁగొను,డాగు,డాఁగొను	మాటుపడు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
దాఁగురింతలు	దాఁగుడుమూఁతలు, దాఁగిలిమూఁతలు, దాఁగిలిమ్రుచ్చులు, గాఁగిఁమ్రుచ్చులు, డాఁగుడుమూఁతలు డాఁగురింతలు, డాఁగుడుమూఁతలు, డాఁగిలిమూఁతలు డాఁగిలిమ్రుచ్చులు, డాఁగనమ్రుచ్చులు	కనుమూసికంతలు
దాడిమము	దాడిమి	దానిమ్మ
దానిమ్మ	దాడింబ దాళిమ్మ దాళింబ, దాడిమ్మ దాడినిమ్మ	దాడిమము
దాపర	డాపల	యెడమదిక్కు [గు
దాయితుఁడు	దాయితుఁడు	దండుగకొనఁబడినవాఁ
దామెర	పలుదామెర	ఒకపక్షి
దాయి	దాది దాదిలి	పాలిచ్చుస్త్రీ
దాయము	డాయము	దగ్గఱగు
దారణము	విదారణము	కయ్యము చీల్చుట
దారి	దోరి	ఆయుధధార
దావరి	దావరీఁడు	శూరుఁడు
దావికము	దేవిక	ఒకనది
దాసేఁడు	దాసుఁడు	కొలచేఁబ్రతుకువాఁడు
దాసరి	దాహరి	హరిదాసుఁడు
దాసేయుఁడు	దాసేరుఁడు	దాసీపుత్త్రుఁడు
దికామొకము	దిక్కుమొగము దిక్కుమొగము	కాందిశీకుఁడు
దిక్కు	దిశ దిశ	దెస
దిగ్గియ	డిగ్గియ డిగియ	నడబావి
దిటము	డిటవు దిట్ట దిట్టము	దృఢము
దిటవరి	డిట్ట దిట్టఁడు	ధృష్టుఁడు
దిరిసెము	గిరిసెము, దిరిసెనము	శిరీషము
దివి	దివము	స్వర్గము
దివిటి	దివిటీ దివ్విటి దివ్విటీ, దివటి దివటీ, దివ్వటి దివ్వటీ దివ్వెటి, దీటి, దీవటి దీవిటి	కాగడా
దివియ	దివ్వియ, దీవియ, దివె, దివ్వె దీవె, దిబ్బెము, దివ్వ	దీపము
దివిషత్తు	దివిషదుఁడు, ద్యుషత్తు, ద్యుషదుఁడు	దేవుఁడు
దిష్టము	దిష్టి	ఆనందము కొలత
దిస్స	డిస, దెస	దిక్కు
దీపము	ప్రదీపము	దివ్వె
దీప్యము	దీపకము దీప్యము, దీపనీయు	ఓమము
దీమము	దీము	పెంటజంతువు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
దీవన	దీవెన	ఆశీర్వాదము
దుండిగము	దుండుకము దుండిలము	దుండగము
దుగ	దువ	రెండు
దగ్గె	దగ్గి	దగ్గ
దుత్తూరము	దత్తూరము దస్తూరము ధత్తూరము దస్తూరము	ఉమ్మెత్తచెట్టు
దుప్పటము	దుప్పటి,దుప్పటీ,దువ్వటము	దువ్వలువ
దుమ్ము	దుమారము దువ,దవ్వ తుమురు గ్రమ్మ త్రమ్మ	ధూళి
దురోదరుఁడు	దురూదరుఁడు	జూదగాఁడు
దుర్గ	దుర్గి	పార్వతి
దువాళము	దువాళి	ప్లుతగతి విశేషము
దుర్వ	దూర్వ	చిఱుతపలి
దుహి	ద్రుహి	కూతురు
దూపటిలు	దూపటిల్లు దూపించు,దూపిలు దూపిల్లు	పరితపించు
దూయు	డూయు	ఆకులు మొదలైనవానిని కాడనుండియూడలాగు
దూలగొండి	దూలకొండి దూలగోవెల దురదగోవెల	దురదగొండిచెట్టు
దూషి	దూషిక దూషీక దూషము	కంటిపుసి [మోకు
దూష్య	చూష	ఏనుఁగునడుము తోలు
దృక్కు	దృశ	చూపు నేత్రము
దృషత్తు	దృశత్తు	ఱాయి
డెందము	డెందము	మనస్సు
దెప్పరము	డెప్పరము,డెప్పర	అసాధ్యము
దెప్పు	డెప్పు	ఎత్తిపొడుచు
దేకి	దేవకి	శ్రీకృష్ణునితల్లి
దేరిజే	దేరీజే	గుడారము
దేవకము	దేవనము	పాచిక
దేవతాళము	దేవతాడము,తాడకము	దేవతాడిచెట్టు
దేవరుఁడు	దేవృఁడు	మగనితమ్ముఁడు
దేవాజీవుఁడు	దేవాజీవి	పూజారి [ట
దేవురింపు	దేవురు దేవరింపు	దీనవృత్తిని యాచించు
దేవెరి	దేవేరి	దొరసాని
దైతేయుఁడు	దైత్యుఁడు	రక్కసుఁడు
దొంగ	డొంగ	చోరుఁడు
దొంగిలించు	దొంగిలు	దోఁచు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
దొంతి	దొంతర,దొర	వస్తువుపై వస్తువుగ నుం
దొడ్డ	దొడ్డు	విస్తారము [డుట
దొన్నియ	దొన్నె దొప్ప డొప్ప	త్రాగఁదగినపాత్ర
దొరకు	దొరకువడు,కొరకొను	లభించు
దోనె	దోనియ దోని	ఒకనావ
దోఁపు	దోఁపుడు,దోఁపిడి,దోఁపడము	చౌర్యము
దోయిలి	దోసిలి	అంజలి
దోరణము	తోపకము	తోరణము
దోసియ	దోసె	రొట్టె
దోహదవతి	దోహళవతి	వేవిళ్ళుగలస్త్రీ
దౌడ	దవుడ దవడ దాళువ	చెక్కిలి బుగ్గ
దౌత్యము	దూత్యము	దూతకర్మ
ద్యూతము	ద్యూతి	జూదము
ద్రమిడుఁడు	ద్రమిణుఁడు ద్రావిడుఁడు,ద్రావిణుఁడు	ద్రవిడదేశస్థు డు
ద్రుంగు	త్రుంగు	చచ్చు
ద్రుకిలిమము	కిలిమము	దేవదారుచెట్టు
ద్రుణి	ద్రుణము ద్రూణము,ద్రోణము	తేలు
ద్రుమము	ద్రువు	చెట్టు
ద్రుహణుఁడు	ద్రుహిణుఁడు ద్రుఘణుఁడు	బ్రహ్మ
ద్రోవది	ద్రోపది	ద్రౌపది
ద్వయి	ద్వయము,ద్వంద్వము,ద్వితయము ద్వైతము	రెండు
ద్వారవతి	ద్వారావతి	ద్వారకాపురము
ద్వాఃస్థుఁడు	ద్వాఃస్థితుఁడు	ద్వారపాలకుఁడు
ద్విషుఁడు	ద్విషదుఁడు,ద్విషంతుఁడు,ద్వేషణుఁడు	విరోధి

ధ

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ధని	ధనికుఁడు	ద్రవ్యవంతుఁడు
ధనుఃపటము	పటము,ధనువు	మొరవిచెట్టు
ధనువు	ధనుస్సు ధన్వము	విల్లు
ధన్య	ధన్యాకము,ధాన్యము,ధాన్యాకము,ధని ధనిక,ధనికము ధాని,ధాన,ధానకము,ధానాకము ధానేయక,ధానేయకము,ధనము	దనియము
ధమ్మిల్లము	ధమ్మల్లము	కొప్పు
ధర	ధరణి,ధారణి,ధరుణి,ధారుణి	భూమి
ధరిత్రి	ధారయిత్రి	భూమి
ధర్మయుక్కు	ధర్మయుజుఁడు,ధర్మయుఁడు,ధర్మయువు	పుణ్యాత్ముఁడు
ధర్షణి	చర్షణి	ఱంకులాడి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ధవళము	ధవళి	తెల్లన
ధామార్గవము	ధామార్గ్గవము	ఉత్తరేణి
ధీరము	పీరము	కుంకుమపువ్వు
ధీవరుడు	తీవరుఁడు	పల్లెకారి
ధుతము	ధూతము	కదలింపఁబడినది
ధుర	ధురి	బరువు
ధురంధరుఁడు	ధూర్వహుఁడు, ధుర్యుఁడు, ధురీణుఁడు, ధౌరేయుఁడు	బరువుమోయువాఁడు
ధువిత్రము	ధవిత్రము	ఇత్త్రితోలు,విసనకఱ్ఱ
ధూపాయితుఁడు	ధూపితుఁడు	తపింపఁబడినవాఁడు
ధూమ్రము	ధూమలము	నల్లనైనయెఱుపు
ధూమాటము	ధూమ్యాటము	కూఁకటిమూఁగపిట్ట
ధూర్తుఁడు	ధార్తుఁడు	జూదమాడువాఁడు
ధృష్టుఁడు	ధృష్ణుఁడు,ధృష్ణువు	దార్ఢ్యముగలవాఁడు[ది
ధృష్టుఁవు	ధృష్టహోము	సభలోసంశయింపఁబడిన
ధార్త్రిక	ధార్త్రికము,	దుండగము
ధ్యాయము	ధ్యామము	కామంచికసవు

న

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
నంగ	నంగనాచి	తెలియనట్టుండుగడుసరి
నక్కెర	నక్కెర	కంది
నక్తమారము	నక్తమాలము	క్రానుగుచెట్టు
నఖము	నఖరము	గోరు
నగము	నాగము	పాము,కొండ
నగరి	నగరము	పట్టణము
నగరు	నగలు నవరు	రాజగృహము
నగు	నగవు నవు,నవ్వు	హాసము
నగుఁబాటు	నవుబాటు,నవ్వుబాటు	నింద నడి
నచ్చిక	నిచ్చిగ,నమ్మిక నమ్మిగ	నమ్మకము
నటనము	నాట్యము	ఆట
నటుఁడు	నటి	ఆటనేర్పుగలవాఁడు
నట్టు	నట్టి	స్థానము
నట్టువు	నట్టువుఁడు	నృత్యముచేయువాఁడు
నడ	నడక,నడయూట,నడపు నడుపు	గతి
నడత	నడవడి,నడవడిక,నడిలి నడ్తి,నడువడి,నడపు	ప్రవర్తనము
నడమీనము	నలమీనము	ఒకచేఁప
నడికేయి	నడికిరేయి నడికిరేలు,నడురే	నడురేయి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
నడ్వాంతము	నడ్వలము	క్రాలుకసువుగలదేశము
నదము	నాదము	ధ్వని
ననంద	ననాంద, నానంద నానాంద, ననందిని	ఆఁడుబిడ్డ
నప్త	నప్త్రి	మనుమరాలు
నభము	నభసము, నభస్సు	ఆకాశము
నమషితుఁడు	నమస్యితుఁడు	నమస్కరింపఁబడినవాఁడు
నయము	నాయము	నీతి, పొందించుట
నరకము	నారకము	పాపలోకము
నరాజి	నరాజీ నారాజి నారాజీ	ఖడ్గము
నరుఁడు	నారుఁడు	మనుష్యుఁడు
నల	నలి నలుసు	ఎండుకసవు
నలఁక	నలఁకువ నలి నలుకువ	రోగము
నలినము	నలీనము, నలము, నలికము నాళికము నాళీకము	పద్మము
నలు	నాలుగు	చతుస్సంఖ్య
నలుగురు	నల్గురు నలువురు, నల్వురు	చతుస్సంఖ్యవారు
నలుపు	నల్ల నల్లన	నైల్యము
నల్లిక	నలికిరి	రక్తపుచ్ఛి
నల్లేరు	నల్లేరు	వజ్రవల్లి
నవము	నవీనము, నవ్యము	క్రొత్తది
నవల	ననలా	స్త్రీ
నవాసాగర	నవాసారము	ఒకతెగయుప్పు
నస	నస్సు, నాస, నాసిక	ముక్కు
నాఁగలి	నాఁగెలు, నాఁగేలు నాగేరు	లాంగలము
నాగవలి	నాగవల్లి	నాకబలి
నాగసాని	నాగపసాని, నాగప్పసాని	నాగవల్లి
నాగు	నాగువు	పాము
నాడిక	నాడు నాణిపు	దేశము
నాఁడునాఁడు	నానాఁడు	దినదినము
నాడెము	నాణెము, నాణియము	మంచిది
నాతుక	నాతి	ఆఁడుది
నానుట	ఆనుట	పూనుట
నానోడు	నానుడి నానొడి నానుడు	లోకప్రవాద
నారింగము	నాగరంగము	నారింజచెట్టు
నారము	నారాచము	బాణము
నారాయణుఁడు	నారయాణుఁడు, నరాయణుఁడు, నరాయుఁడు	విష్ణువు
నారికడము	నారికేడము	కొబ్బరిచెట్టు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
నారికేళము	నారికేళిము, నారికేళి నారికేళి నారికేర ము నారికరము, నారికేరము నారికేరము	టెంకాయ
నాళిక	నాలుక నాల్క, నాలుక	జిహ్వ
నాళము	నాళి	తామరతూడు
నాళి	నాడి	కాడ గొట్టము
నికషము	కషము	ఒరగంటురాయి
నికాయము	నీకాయము నికాయ్యము, నికాయ్యము	ఇల్లు
నికాశము	నీకాశము	సమానము
నికుంజము	కుంజము	పొదరిల్లు
నికేతము	నికేతనము నీకేతము కేతము	ఇల్లు
నిక్కము	నిక్కువము, నికము	నిజము
నిక్వాణము	నిక్వణము	వీణాదులధ్వని
నిగదము	నిగాదము	వివరించుట
నిగళము	నిగడము	ఏనుగుకట్టుగొలుసు
నిగుఱు	నివుఱు నీఱు	బూడిద
నిగ్రాహము	నిగ్రహము	అడ్డగింపు
నిచికి	నైచికి	మంచిరూపముగలిగి చాలపాలిచ్చునావు
నిచోళము	నిచోళము చోళము	పక్కదుప్పటి
నిచ్చ	నిచ్చలు	నిత్యము ఎల్లప్పుడు
నిచ్చయము	నిచ్చల నిచ్చలు	నిశ్చయము
నిటలము	నిటాలము, నిటీలము నిటిలము, నీటిలము	నుదురు
నిట్ట	నిట్ర, నిట్రు	లంకణము
నిట్టు	నిశ	రాత్రి
నిట్రాడు	నిట్టరాడు	ఆధారస్తంభము
నిడివి	నిడుద నిడుపు	పొడవు
నిదుర	నిద్దుర	నిద్ర
నిదేశము	నిర్దేశము	ఉత్తరువు
నిద్దము	నిద్దా	స్నిగ్ధము
నినాదము	నినదము	ధ్వని
నిపాఠము	నిపఠము	చదువుట
నిప్పు	నిప్పుక	అగ్ని
నిమిషము	నిమేషము	కనుఱెప్ప ఱెప్పపాటుకాలము
నియమము	నియామము నియామకము	నిశ్చయము
నియంతృడు	యంతృడు	సారథి
నియాతనము	నిపాతనము	పడద్రోయుట

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
నిరసనము	నిరాసనము నిరాసము	తిరస్కారము
నిర్వృతి	నైఋతి నైఋతుఁడు	ఒకదిక్పాలకుఁడు
నిర్వాసనము	నిరాసనము	చంపుట
నిలువరము	నిలువారము నిల్వరము ఇలవరము ఇలువరము,ఇలువారము ఇలారము	యాథార్థ్యము
నివరి	నివ్వరి నీవరి	ఒకధాన్యము
నివాళి	నివ్వాళి,నివాళిక నివ్వాళిక	ఆరతి
నివాసము	నివాసనము నివసము నివసనము వసనము, వాసము నివసానము	ఇల్లు
నివ్వెఱ	నివ్వెఱగు నివ్వెఱపాటు,నివ్వెర	నిర్భరాశ్చర్యము
నిశపతి	నిశాపతి	చంద్రుఁడు
నిష్కళి	నిష్కళి	ముట్టుడిగిన స్త్రీ
నిష్కూహము	నిష్కూహము నిష్కుటము నిష్కుహము	చెట్టుతొఱ్ఱ [సంధి
నిష్ఠ	నిష్ఠము	నాట్యమందు౹బంచమ
నిష్ఠేవము	నిష్ఠేవనము నిష్ఠీవనము నిష్ఠ్యూతి	ఉమియుట
నిసుఁగు	నిసువు	పసిబిడ్డ
నిస్స్వుఁడు	నిస్స్వకుఁడు	బీదవాఁడు
నిస్వనము	నిస్వానము	ధ్వని
నిహాక	నీహాక	ఉడుము
నీతము	నీతకము	నియుతము
నీరజనము	నీరాజనము	హారతి
నీరువంగ	నీరుత్తువంగ	నల్లవంకాయ
నీలాంగువు	నీలంగువు	పురుగు
నీలి	నీలిని	నీలిచెట్టు
నీలుగు	నీల్గు నిలుగు,ఈలుగు	చచ్చు
నీవృత్తు	నివృత్తు	పల్లె ఊరు,దేశము
నీవు	ఈవు	ఎదుటవినువాఁడు [కిణీ
నీశారము	నిశారము	శరీరమంతయుఁగప్పుపు
నీహారము	నీహారము నిహారము	మంచు
నుడి	నుడుగు,నుడువు నుడికారము,నొడి నొడుగు,నొడువు నొడికారము	మాట
నుదురు	నెన్నుదురు	నిటలము
నున్న	నున్నన నునుపు	స్నిగ్ధము
నురుగు	నురువు	ఫేనము
నవు	నావ	ఓడ
నువు	నువ్వు నూవు నూ	తిల

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
నూచ	నూచము	చూర్ణము
నూతనము	నూత్నము	క్రొత్తది
నూయి	నూయ నుయి నుయ్యి	బావి
నృత్తము	నృత్యము	ఆట
నృసేనము	నృసేన	మనుజసైన్యము
నెగులు	నెవులు నొగులు, నొవులు, నోవి, నొవ్వి నోవు నొవ్వ	నొప్పి
నెగ్గు	నెగ్గము నెగ్గింపు	అపవాదము
నెత్తరులు	ముత్తరులు	వలులు
నెత్తురు	నెతురు	రక్తము
నెపము	నెవము	మిష
నెమలి	నెమ్మి నవలి నమ్మి నెమిలి, నెమ్మిలి నెవిలి	మయూరము
నెమ్మి	నెమ్మది	శాంతము
నెయ్యము	నేయము, నెయ్యమి, నెమ్మి నెమ్మిక	స్నేహము
నెయ్యి	నేయి నే	ఘృతము
నెరయు	నెఱయు	విస్తరించు
నెఱవు	నెఱను	ఆయము వైపు
నెఱకలు	నెఱులు	తలవెండ్రుకలు
నెఱియ	నెఱె నెఱ్ఱియ నెఱ్ఱె	నేలపగులు
నెలత	నెలతుక	ఆడుది
నెవ్వగ	నెవ్వము	అతివిచారము
నేజ	నేజము నేజా	చిల్లకోల
నేఁతరి	నేఁతకాఁడు	సాలె
నేదిష్టము	నేదీయాంసము	మిగులదగ్గరనున్నది
నేను	ఏను	ముచ్చటించుతాను
నేమము	నేమకము	ఏర్పాటు, ఆచారము
నేము	ఏము, మేము	'నేను' నకు బహువచనము
నేయుఁడు	నెయ్యుఁడు, నెయ్యరి	స్నేహితుఁడు
నేరము	నేరమి నేవము, నెవము, నెపము, నెరసు	తప్పు
నేరుతును	నేతును నేర్తును	వాడఁ దెలియును
నేరేడు	నేరేడు, నేరెడు, నేరేఁడు	జంబూవృక్షము
నేలమాలె	నేలమాలియ, నేలమాలె	భూమిలోపలియిల్లు
నేస్తకాఁడు	నేస్తి నేస్తు	స్నేహితుఁడు
నైవేద్యము	నివేదనము	దేవుని కారగింపబడునది
నైషధుఁడు	నిషధుఁడు	నలచక్రవర్తి
నొసలు	నెన్నొసలు	నుదురు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
నోవి	నోవ్వ నోవు నొవ్వ	బాధ
	ప	
పంగ	ప్రంగ, ప్రగ్గ	పలవకొమ్మ
పంగిణీ	పంగెన పంగిడి పంగిడీ	ఏన్గునుబట్టుపల్లము
పంచే	పంచెపాక పంచపాళి పంచాది	వసారా
పంచాణపువాడు	{ పంచాణంపువాడు పంచాణమువాడు పంచాణంబువాడు }	శిల్పకారి
పంటెము	పంటె పంటెకోల పటంటె	నూలుచుట్టుసాధనము
పండుగ	పండుగు పండువ పండువు	పబ్బము
పండులు	పండ్లు పల్లులు	దంతములు
పండులు	పండ్లు	ఫలములు
పంతము	పంతు	ప్రతిజ్ఞ
పందికొక్కు	కొక్కు	మూషకము [మ్ము
పందియము	పందెము పన్నిదము	జూదములోనొడ్డుసొ
పందిలి	పందిరి	కాయమానము
పక్క	ప్రక్క	వైపు
పక్కియ	పక్క ప్రక్క ప్రక్కి ప్రిక్క	నీరుకాకి,గన్నెరు
పగ	పగర	వైరము
పగతుడు	పగతుడు పగ పగఱు,పగవాడు	విరోధి
పగలు	పవలు	దినము
పగులు	పవులు	వ్రక్కలగు
పగ్గియ	పగ్గె	ప్రజ్ఞ
పచంపచ	పత్రంపచ	పిల్లపిచ్చర
పచ్చబంగాళము	పంచబంగాళము	అదృశ్యము
పచ్చ	పచ్చన పచ్చదనము	పసిమివన్నె
పచ్చెము	పచ్చియము	ఎదుటనేదొంగిలించుట
పటచ్చరుడు	పాటచ్చరుడు	దొంగ
పటము	పటి	వస్త్రము
పటలము	పటలి	గుంపు
పటాక	పతాక	ధ్వజము
పటుసాలె	పట్టుసాలియ పట్టుసాలె	పట్నూలవాడు
పటోలము	పటువు	చేదుపొట్ల
పట్టణము	పట్టనము పత్తనము పాట్టణము పాత్తనము	పురము
పట్టపగలు	పట్టపవలు	మధ్యాహ్నము
పట్టు	పట్టుడు పట్టుదల	అభినివేశము
పట్టె	పట్టియ	సవాయువంటిబద్ద

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పడంతి	పణంతి పడతుక,పడంతుక	ఆఁడుది
పడవాలు	పడాలు	సేనానాయకుఁడు
పడికము	పడిగము పడిగ	పీకదాను
పడిగ	పడె పడిగె పటము	ఫణము [చ్చుట
పడిద	పడిదియ పడిదె పడిదియ	చాకలియు దైర్కుఁ గట్టిలి
పడిదియము	పడిదెము	బజ్జి
పడియ	ఒడియ	పచ్చికపట్టి
పడిహారి	పడిహారి,పడిహారుఁడు పడిహారుఁడు	హార్యారా
పణస	పనస	ఒకచెట్టు
పణితవ్యము	పణ్యము	అమ్మఁదగినది
పతత్రము	పత్త్రము	ఱెక్క
పతత్రి	పత్త్రి	పక్షి
పతద్గ్రహము	పడద్గ్రహము ప్రతిగ్రాహము	తమ్మపడిగ
పతము	పతగము,పతంగము,పతంగమము	పక్షి
పత్త్రరేఖ	పత్త్రలేఖ,పత్త్రాంగుళి పత్త్రావళి	కాంతల స్తనాదులందు లిఖించుమకరికాపత్త్రములు
పత్త్రి	పత్త్రిక,పత్త్రము పత్త్రికము పాత్రి పత్తి పత్తిరాకు	ఆకు
పత్త్రిక	పత్త్రికము	చిన్నకత్తి,చాకు
పథము	పంథ	మార్గము
పదము	పాదము	చరణము
పద్రు	పదరు,పదురు	తొట్రుపాటు
పదరుచు	పదురుచు పద్రుచు	గబగబవాఁగుచు
పదుగురు	పదువురు, పదురు పదుండ్రు పదుగుండ్రు	10 మంది
పదుఁడు	పదకుఁడు పదికుఁడు పత్తి పదాతి, పదాతికుఁడు పదాతిగుఁడు	కాలిబంటు
పద్దియము	పద్దెము,పద్దె	పద్యము
పద్మగర్భ	పద్మగర్భుఁడు,పద్మనాభి పద్మనాభుఁడు	విష్ణువు
పనంటి	పంటి	మూఁటి వెడల్పుగల కడవ
పనితము	పణితము పనాయితము పణాయితము	పొగడఁబడిన దేవతా
పనుచు	పనుపు,పంపు పంపు	పంపించు [దులు
పన్నిద్దఱు	పన్నిదుగురు పన్నిరువురు,పన్నిర్వురు	పండ్రెండుగురు
పచ్చము	ప్రచ్చము	పర్వము
పయస్సు	పయము,పయసము పాయసము	పాలు,నీరు
పయిర	పయర,పయ్యర,పయ్యెర,పైర	దక్షిణపుగాలి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పయిరు	పైరు	సస్యము
పయెట	పయ్యెట పయఁట పయ్యఁట పయిఁట పైట	పయ్యెద
పయెద	పయ్యెద పయ్యద పైయద	పైట
పర	పార	పటలము
పరము	పారము	2 డ్డా ఆవలిగట్టు
పరమేష్ఠి	పారమేష్ఠి	బ్రహ్మ
పరాక్రమము	విక్రమము	పౌరుషము
పరాగము	ప్రాగము	దూళి పుప్పొడి [వాఁడు
పరాయణుఁడు	పారాయణుఁడు	విషయమందాసక్తికల
పరావరము	పారావారము పారవారము పారాపారము	సముద్రము
పరిఖ	పరిఘ	అగడ్త
పరిగొను	పఱిగొను	పొందు చుట్టుకొను
పరిఘము	పరిఘాతనము	ఇనుపకట్లగుదియ [ట
పరిదానము	ప్రతిదానము	వస్తువును మార్చుకొను
పరిభవము	పరిభావము, పరాభవము, పరీభవము, పరీ భావము పారాభవము	తిరస్కారము
పరిమళము	పరీమళము	ఇంపయినవాసన
పరిమార్చు	పఱిమార్చు	చంపు
పరిరంభము	పరీరంభము	కౌఁగలి
పరివసితులు	పరివస్సితులు	ఉపచరించినగురువు మొదలగుపెద్దలు
పరివిత్తి	పరివిత్తుఁడు	తమ్మునకుఁ బెండ్లియైతన కుఁ బెండ్లి కానియన్న
పరివృఢుఁడు	పరిబృఢుఁడు	రాజు
పరివృతము	పరీవృతము	చుట్టుకొనఁబడినది
పరివేషము	పరీవేషము పరివేశము	సూర్యచంద్రులచుట్టు నుండుకాంతిమండలము
పరిసారము	పరిసర్య	భూమి యంత యూఁది
పరిస్రుత	పరిస్రుత్తు	కల్లు [రుగుట
పరిహాసము	పరీహాసము	ఎగతాళి
పరుఁజు	పరుంజు	కత్తిపిడిపట్టు [కణుపు
పరువు	పరుస్సు	వెదురుమొదలగువాని
పరుసఁదనము	పరుసనము పరుసన పరుసు పలుసము	కాఠిన్యము
పర్యంకము	పల్యంకము	పలంగు
పఱచు	పఱుచు	పడఁజేయు
పఱత	పఱతి పఱద పఱవ వరద పఱద,వఱ్ఱు	ప్రవాహము తఱగతి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పలపల	పలచన,పలపలన,పల్పలన	విరళము
పలము	పలలము,పాలలము	మాంసము
పలవరము	పలుభరము,పలవరింత, పలువరింత, పలవరింపు,పలుభరింపు పల్లఅపు	ప్రలాపము
పలుగుఱ్ఱడు	పలుగురు పలుపుఱ్ఱడు,పలువురు,పల్వురు	అనేకులు
పల్గంటి	పలుగంటి,పల్గంటు,పలుగంటు,పల్గొన్న	దంతక్షతము
పల్మరు	పలుమరు పల్మారు, పలుమారు, పల్మఱు పలుమఱు,పల్మాఱు పలుమాఱు	చాలతడవలు
పల్యంకము	పల్యంకిక	పాలకి
పల్యయనము	పల్యాయణము పర్యాణము	గుఱ్ఱపుజీను
పల్లటి	పల్లటీ చేపల్లటీ,అంతరపల్లటీ	పావురము
పల్లము	పల్లు,పల్లుము,పల్కుడు	గోయి
పల్లవుఁడు	పల్లవికుఁడు	జారుఁడు
పల్లియ	పల్లె,పలియ	చిన్నగ్రామము
పల్లు	పలు	దంతము
పల్లెరు	పల్లేరు	త్రికంటకము
పల్లెము	పళ్లెరము పళ్యము	పాత్రవిశేషము
పవనము	పవము	తూలుపోఁబట్టుట
పవి	భవి	వజ్రాయుధము
పవ్వడించు	పవ్వళించు,పవళించు,పవడించు	శయనించు
పసదనము	పసాదము సాదము	ప్రసాదము
పసరుమొగ్గ	పసిమొగ్గ పసిరికమొగ్గ	కోరకము
పసరు	పసురు	ఆకుపచ్చ
పసారము	పసారు,పచేరు పచారు	ప్రచారము,ప్రసారము
పసి	పసురము పసులము	పశువు
పసిమి	పసిమిడి పసపుఁజాయ	పచ్చఁదనము
పసుపు	పసపు పసయ	హరిద్రము
పస్తు	నిప్పస్తు,పస్తిల్లి	ఉపవాసము
పస్త్యము	వస్త్యము,వాస్త్యము,అవస్త్యము,వస్తము	ఇల్లు [గు
పాండరము	పాండురము,పాండువు	తెలుపుపసపుకలసినరం
పాండితి	పాండిత్యము	పండితునిధర్మము
పాంథుఁడు	పథికుఁడు	త్రోవనడచువాఁడు
పాంశల	పాంసుల	ఱంకులాడి
పాంశువు	పాంసువు	పరాగము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పాకకృష్ణము	కృష్ణపాకము, ఫలకృష్ణము, కృష్ణఫలము, ఫలపాకము, పాకఫలము, కృష్ణపాకఫలము, కృష్ణఫలపాకము, పాకకృష్ణఫలము, పాకఫలకృష్ణము	కలివిచెట్టు
పాచితము	ప్రాచితము	ప్రాయశ్చిత్తము
పాట	పాటి, పాటు, పాళము	విధము
పాటల	పాటలము	కలిగొట్టుచెట్టు, మొక్క—పుఁజెట్టు [రము
పాటల	పాటలి	కలిగొట్టుచెట్టు ఒకపు
పారము	పరము, నిపారము	చదువుట [పెండేరము
పాడము	పాడగము, పాడవాము, పాగడము	స్త్రీలకాలినగ, గండ
పాణము	పాణి	హస్తము
పాణిని	పానిని	వ్యాకరణసూత్రకర్త
పాతగిలు	పాతగిల్లు, ప్రాతగిలు, ప్రాతగిల్లు	ప్రాతదియగు
పాతర	పాత్ర	ఆటది, ఆట
పాతిక	పాతిక	4 వ వంతు
పాత్రము	పాత్రి	భోజనపాత్ర
పాదము	పదము	చరణము
పాదరి	పాదిరి, పాదిలి	కలిగొట్టుచెట్టు
పాదుకలు	పాదపలు, పాదువులు	పావుకోళ్లు, చెప్పులు
పాదుకృతుఁడు	పాదూకృతుఁడు	మాదిగవాఁడు
పాప	పాపఁడు	పసిబిడ్డ
పాపాసులు	పాపోసులు, పాయపోసులు	ముచ్చెలు
పామ	పామము	గజ్జి [నది
పాముది	పాపది	పామసంబంధమయి
పాయగిలు	పాయగిల్లు, పాయవడు, పాయవాఱు, పాయు	తొలఁగు, భేదమగు
పారగతము	పారంగతము	దరిఁజేరినది
పారతము	పారదము	పాదరసము
పారంపర్యము	పారపరి	వరుసగావచ్చినది
పారావతము	పారవతము, పారవము	పావురము
పారిఖ్యాతము	పారిఖ్యాతి	పరిఖ్యాతునిధర్మము
పారిపార్శ్వకుఁడు	పారిపార్శ్వగుఁడు	సూర్యునిపార్శ్వదేవత
పారిప్లవుఁడు	పరిప్లవుఁడు	పమ్మరి
పారిషత్తు	పారిషదుఁడు	ప్రమథుఁడు
పారుష్యము	పారుషము	పగతనము
	పాఱఁబోఁత	పాఱఁబోయుట

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పాఱుడు	పాఱుట,పారుట	ప్రవహించుట
పాఱులు	పాఱ్లు	బ్రాహ్మణులు
పాలకి	పాలకీ,పల్లకీ పల్లక్కి పల్లకి,పాల్కి	అందలము
పాలన	పాలనము	ఏలుట రక్షించుట
పాలంక్య	పాలుక్య	ఒకవాసనవస్తువు
పాలాశము	పలాశము	మోదుగు ఒకరంగు
పాలింది	పాలిని	పల్ల తెగడ
పాలెము	పాలియము	పల్లె
పాళె	పాళెము,పాళియము	సేనవిడిది
పావకోళ్లు	పావుకోళ్లు,పాఁకోళ్ళు,పావలు,పాగలు పావాలు,పాగాలు	పాదుకలు
పావురము	పావురాయి,పారువము,పారవము,పార్వము,పారువాయి	పారావతము
పాశకము	ప్రాసకము	పాచిక
పాశ్చాత్యము	పశ్చిమము	చివర,పడమర
పాశిక	పాచిక	సొగటాలకాయ
పాసెము	పాసియము	పాయసము
పింగము	పింగళము	గోరోచనమువంటివన్నె
పించెము	పించెము,పించియము పీఁచెము,పెంచెము	నెమలిపురి
పిండ	పిండియ,పిండె	రూప
పిచుమందము	పిచుమర్దము	వేపచెట్టు
పిచ్చి	పిచ్చె	పైత్యము
పిటకము	పీటకము	పొక్కు,బొబ్బ
పిటకము	పేటకము	పెట్టె
పిడి	పిడికిలి	ముష్టి
పిడికిలులు	పిడికిళులు,పిడికిళ్ళు	ముష్టులు
పిడుగు	పిడ్గు	అశని
పిడుఁదు	పిడుఁజా,పిణుఁజా	గోమారి
పితాపిత	పితృపిత	తండ్రితండ్రి
పితామహుఁడు	పితమహుఁడు పితామహుఁడు, పైతామహుఁడు	బ్రహ్మ,విష్ణువు,శివుడు తండ్రి,తండ్రితండ్రి
పితాళ్ళు	పెతరులు	పితరులు
పిదుకుట	పిదుకుట	దోహదముచేయుట
పిత్తడి	పిత్తళి,ఇత్తడి,ఇత్తళి	ఒకలోహము
పినద్ధము	అపినద్ధము	కట్టఁబడినబట్ట
పిన్న	పిన	చిన్న

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పిప్పలము	పిప్పలి	రావిచెట్టు పిప్పి పిప్పిరి
పియాళము	ప్రియాళము	మొరటిచెట్టు [పిసు
పిరంగి	ఫిరంగి	శతఘ్ని
పిఱుపీఁకు	ఉఱ్వీఁకు పాఱు	అంగలార్చు
పిఱుతివియు	పిఱుతివుచు పిఱుదీయు,పిఱువోవు పిఱుసను	పరాఙ్ముఖుఁడగు
పిలుఁగు	పినుఁగు	లుబ్ధు
పిల్లనఁగ్రోవి	పిల్లఁగ్రోఁవి,పిల్లనగ్రోలు పిల్లఁగ్రోలు,పి ల్లఁగ్రోవి	ఊఁదు వెదురుగొట్టము
పిల్లపిచ్చర	పిల్లపీఁచెర,పిచ్చర	శతావరి
పిల్లాఁడి	పిల్లాణి,గిజిపిల్లాఁడి	స్త్రీకాలివ్రేలినగ
పిసిడి	పిసిని పిసినిగొట్టు పిసినారి	లోభి
పీఁచెమణఁచు	పించెమణఁచు పీఁచెమడఁచు పించెమడఁ చు పీఁచెమణుచు	చంపు మదముడుపు
పీతదారువు	పూతిదారువు దారువు	దేవదారుచెట్టు
పీతని	పీవని	ముయ్యాకుపొన్న
పీతసాలకము	పీతసారకము	వేఁగిమాను
పీతి	వీతి	గుఱ్ఱము
పీనిఁగ	పీనుఁగు పీన్గు	శవము
పీనసము	పీనెశము	పడిసెము
పీయూషము	పేయూషము	జున్నుపాలు
పీవము	పీవరము	బలిసినది
పుంట	పూట,పురంట	అర్ధ దినము
పుండరీకము	పుండరి	తెల్లతామర
పుక్క	పుక్కిలి పుక్కిలింత పుకిలింత	బుగ్గనిండను
పుచ్చటిక	వుచ్చడిక పుచ్చడీక,పుచ్చడీకతనము	సిగ్గు
పుటము	పుటి	దొప్ప
పుటిక	పుటికె పుట్టిక,పుట్టి బుట్ట,బుట్టిక,బుట్టి,	పుటి
పుట్టు	పుట్టుక,పుట్టువ,పుట్టువు	జన్మము
పుత్తెంచు	పుచ్చు	పంపు
పున్నెము	పున్నియము,పునెము	పుణ్యము
పురందరుఁడు	పురందుఁడు	ఇంద్రుఁడు
పురాణము	పురాతనము	ప్రాఁతది
పురి	పరి	నూలుచుట్టునది
పురి	పురము	పట్టణము
పురుగు	పుర్గు పురువు,పుర్వు ప్రువ్వు	క్రిమి
పురుషుఁడు	పూరుషుఁడు	మగవాఁడు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పురుహము	పురుహువు పురుభువు పురువు	అధికము
పురూరవుఁడు	పురూరవసుఁడు	ఒక చక్రవర్తి
పురోగుఁడు	పురోగముఁడు, పురోగామి	ముందునడచువాఁడు
పుఱియ	పుఱ్ఱియ, పుఱ్ఱె	కపాలము
పులము	పులకము, పులాకము, పూలకము	గగుర్పాటు
పులిచింత	పులిచించేల పులిచెంచేలి	పుల్లప్రచ్చ
పులిపిరి	పులిపిరికాయ, పులిపిలి పులిపులి పులిపులి కాయ, పుల్పిలి పులిమల	తెల్లపొడలకుష్ఠము
పులియ	పుల్లె, పుల్లియ	ఎంగిలియాకు
పులుకలు	పుల్కలు, పులుకరము	దేహము గగురుపాటుట
పులుగుడు	పులిసుగు, పులిసరి	పాలకిని
పుల్లము	ఫుల్లము, ప్రఫుల్లము, సంఫుల్లము	వికసించినది
పుల్ల,	పుల్లన, పులుసు, పులి పులుపు, పుల్పు	పుల్లఁదనము
పువ్వు	పువు పూవు, పూ	పుష్పము [నది
పుషితము	పుష్టము	పోషింపఁబడినది, బలిసి
పుష్పకేతువు	పుష్పకము	కుసుమాంజనము
పుష్పరథము	పుష్యరథము	విలాసరథము
పుష్పవంతులు	పుష్పవతులు,	రవిచంద్రులు
పుస్తకము	పుస్తము	పాత్రము
పూజరి	పూజారి	అర్చకుఁడు
పూతికము	పూతీకము	నెమలియడుగుచెట్టు
పూను	ఊను	వహించు
పూరితము	పూర్తము	నిండింపఁబడినది
పూరెడు	పూరేడు	ఒకపిట్ట
పూర్ణ	పూర్ణిమ, పౌర్ణిమ, పూర్ణమాసి, పౌర్ణమాసి	పున్నమ
పూర్ణమాసము	పౌర్ణమాసము	అమావాస్యపూర్ణిమలందుఁజేయుయాగము
పూష్కరము	పూష్కారము, పుష్కరము	ఆకాశము, నీరు, పద్మం ఏనుఁగుతొండపుకొన
పృథవి	పృథివి, పృథ్వి	భూమి
పృథులము	పృథువు	పొడవు వెడల్పుగలది
పృథువు	పృథ్వి	నల్లజీలకఱ్ఱ, ఇంగువచెట్టు
పృషతము	పృషత్తు, పృషదము	నీటిబొట్టు
పృశ్ని	పృశ్నిపర్ణి	కోలపొన్నచెట్టు

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పెండె	పెండియ, పెండరము, పెండారము, పెండెరము పెండేరము, గండపెండియ, గండపెండియము, గండపెండరము, గండపెండారము, గండపెండెరము, గండపెండేరము	విజయనూపురము
పెండ్లము	పెండ్లాము	భార్య
పెక్కండ్రు	పెక్కుర, పెక్కండ్రరు	అనేకులు
పెట్టియ	పెట్టె పెట్టి పెట్టిక, పేటె	పేటిక
పెడమరలు	పెడమర్లు పెడమఱు	వెనుకకుఁదిరుగు
పెద్ద	పెద, పెడ	జ్యేష్ఠుఁడు
పెన	పెనఁకువ, పెనఁగులాట, పెనఁగులాటము, పెనుఁకువ, పెనుఁగులాట	యుద్ధము
పెన్నెరు	పెన్నేరు	అశ్వగంధి
పెరరేఁచు	ప్రేచు, ప్రేరేచు, ప్రేరేపించు, ప్రేరేపు, పెరరేపు	ప్రేరేపణచేయు
పెరికె	బెడికె	బిడారు
పెరిమె	పెరిమ	ప్రేమ
పెరుఁగు	పెఱుగు	వృద్ధిఁబొందు
పెరుఁగు	పెర్గు పెరువు, పెర్వు	దధి
పెఱ	పఱ, పెర, పరాయి	ఇతరము
పెలుచే	పెలుచేవ, పేల్చు, పేల్చన, పెల్లు, పెల్లిదము	పెచ్చు
పేట	పేడ, పేటి, పేటము	పెట్టె
పేటి	పేటీ	కాసెకోక
పేడెము	పేరెము, పేరము	ఒకగుఱ్ఱపునడక [దూడ
పేయ	పెయ్య	ఆవుయొక్కయాఁడు
పేరఁటము	పేరంటము, పేరంట్రము	ముత్తైదువసన్మానము
పేరిమి	పేర్మి, పేరిమె, పెమ్మి	పెద్దరికము
పేరుకొనుట	పేర్కొనుట, పేరుకోలు, పేర్కోలు	పేరుపెట్టిపిలుచుట
పేలిక	పేలికె, ప్రేలికె	గుడ్డపాత
పేశీ	పేశీకోశము	గ్రుడ్డు
పైడి	పయిడి, పసిఁడి	బంగారము
పైతృష్వస్రీయుఁడు	పైతృష్వసేయుఁడు	మేనత్తకొడుకు
పొందు	ఒందు, పొందిక	కూడుట
పొగడ	పొవడ	వకుళము
పొగడుట	పొగడిక, పొగడ్త, పొగడు, పొగడికోలు, పొగడిత	స్తుతి

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
పొటకఱి	పొటకత్తి పొట్టకఱి,పొట్టకత్తి	లోలోనబలియుట
పొటి	పొట్టి పొదటి,పొదటు,పొదడు, పొనుగు	కుఱుచ
పొడవు	పొడువు పొడుగు	దీర్ఘము
పొడి	పొడుము,పొడుమ్ము	చూర్ణము
పొత్తి	పొత్తిక	అరఁటిపట్టముడత
పొద	పొదరు	గుల్మము
పొదవు	ఒదవు	పైఁబడు
పొద్దు	ప్రొద్దు	సూర్యుఁడు
పొన	పొన్న	పున్నాగము
పొనపుట	[illegible]నపుట	ఒప్పుట
పొన్నారి	పొన్నారి చిన్నారిపొన్నారి	ముద్దుగులుకునది
పొయి	పొయ్యి,ప్రొయి,ప్రొయ్యి	అధిశ్రయిణి
పొఁటినది	పొనఁటినది	సంస్కరించినది
పొరుగు	పొర్గు పొరువు	ఇంటిప్రక్క
పొల	పొలసు	మాంసము
పొల	పొల్ల	గింజలేనిగడ్డి
పొలఁతి	పొల్తి,పొలఁతుక,పొల్తుక, పొలఁత, పొలుతుక,పొర్తి పోలి	స్త్రీ
పొలము	పొలుపు పొల్పు	విధము
పొలమేర	పొలిమేర,పొలిమెర	సీమాస్థలము
పొవ	పొగ	ధూమము
పొస్తుకము	పొత్తము	పుస్తకము
పోటకము	పోడగము	మశూచి
పోఁడి	పోణి,పోఁడిమి పోణిమి	ఒప్పు
పోడిమి	పోణిమి	రూపలావణ్యము,అలంకారము
పోతవహుఁడు	పోతవాహుఁడు	ఓడకంబమున నుండియు పాయమును జెప్పువాఁడు
పోరాట	పోట్లాట,పోరు	జగడము
ప్రకామము	కామము	ఇష్టమయినది
ప్రకీర్యము	ప్రకిరము	నెమలియడుగుచెట్టు
ప్రక్క	ప్రక్క,పక్క పక్క,పక్కియ,ప్రిక్క	ఒకగ్రంథ్యము
ప్రక్వణము	ప్రక్వాణము	వీణాధ్వని
ప్రక్రమము	ఉపక్రమము	పనికిముందుయత్నము
ప్రఖ్యాతి	ప్రఖ్యాతుఁడు	ప్రసిద్ధుఁడు
ప్రగ్గడ	ప్రెగడ,ప్రెగ్గడ,ప్రెవడ, పెగడ, పెగ్గడ	మంత్రి
ప్రగ్రాహము	ప్రగ్రహము	పగ్గము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ప్రఘణము	ప్రఘాణము	ఇంటిచోపా, నడవా
ప్రఘారము	ప్రాఘారము	కారుట
ప్రచేతసుఁడు	ప్రాచేతసుఁడు	వరుణుఁడు [స్త్రీ
ప్రజ్ఞ	ప్రాజ్ఞి	లోకవ్యవహారమెఱిఁగి
ప్రజ్ఞుఁడు	ప్రజ్ఞువు	పంగటికాళ్లవాఁడు
ప్రణాళము	ప్రనాళము	కాలువ, తూము
ప్రతతి	ప్రతతి, పతతి ప్రతిత	తీఁగ
ప్రతిమానము	ప్రతిమ	చెక్కఁబడినబొమ్మ
ప్రతివసథము	పరివసథము	ఇల్లు
ప్రతిశ్రాయము	ప్రతిశ్రయము ప్రతిశ్యాయము	పడిసెము
ప్రతిష్కశము	ప్రతీష్కశము	జూదము [హారి
ప్రతిహారుఁడు	ప్రతీహారుఁడు	ద్వారపాలకుఁడు పణి
ప్రతిహారకుఁడు	ప్రతిహారికుఁడు, ప్రాతిహారకుఁడు	మాయఁజేయువాఁడు
ప్రతీతుఁడు	ప్రథితుఁడు	ప్రసిద్ధుఁడు
ప్రత్యక్పర్ణి	ప్రత్యక్పుష్పి	ఉత్తరేణి
ప్రత్యూషస్సు	ప్రత్యూషము	ప్రాతఃకాలము
ప్రత్నము	ప్రతనము	ప్రాఁతది
ప్రపథము	ప్రపాథము	మార్గము
ప్రపుల్లము	ప్రఫల్లము	వికసించినది
ప్రపునాటము	ప్రపున్నాటము	తగిరిసెచెట్టు
ప్రపౌండరీకము	పౌండర్యము, పుండర్యము	ఒకగ్రంథ్యము
ప్రబ్బ	ప్రబ్బలి	వేతసము
ప్రభవంతి	ప్రభావిత	సమర్థత
ప్రమదవనము	ప్రమదావనము	ఉద్యానము
ప్రమితి	ప్రమ	నిజముతెలియుట
ప్రమదము	ప్రమోదము	సంతసము
ప్రయత్నము	యత్నము	ఉద్యోగము
ప్రవారణము	ప్రధారణము	లంచమిచ్చుట
ప్రవాళము	ప్రవాలము	వీణాదండము
ప్రవేణి	వేణి	అల్లినజడ
ప్రశస్తము	ప్రయుక్తము	సంభారములు తియఁగఁ బోసినపదార్థము
ప్రష్ఠౌహి	పష్ఠౌహి	చూడిపెయ్య, పడ్డ
ప్రసరణము	ప్రసరణి	దండువిడియుట, అది యంతటనువ్యాపించుట
ప్రసాదము	సాదము, సాదనము	నైర్మల్యము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
ప్రసూత	ప్రసూతక ప్రసూతిక	బిడ్డలుకనునది
ప్రసూతి	ప్రసవము	బిడ్డకానుపు
ప్రసృతము	ప్రసృతి	చేరెడు
ప్రహ్లాదుఁడు	హ్లాదుఁడు	హిరణ్యకశిపునికొడుకు
ప్రాకన	ప్రాకన్న,పాకన,పాకన్న	సదస్యము
ప్రాఘుణకుఁడు	ప్రాఘూర్ణకుఁడు,ప్రాహుణకుఁడు	యాచకుఁడు
ప్రాణ	ప్రాణము	ఉసురు
ప్రాచీనము	ప్రాచీరము	కంచెకోట
ప్రాఁజదువు	ప్రాఁబలుకు ప్రాఁబల్కు	వేదము
ప్రావృట్టు	ప్రావృష,ప్రావృషము	వర్షర్తువు
ప్రేంకణము	ప్రెంకణము ప్రెంకడము	ప్రియంగువు
ప్రేగు	ప్రేవు	అంత్రము
ప్రేతము	పరేతము	నరకమందున్న జంతువు
ప్రేరేపణ	ప్రేరేపణము	ప్రేరణము
ప్రొద్దు	పొద్దు	దినము
ప్రోగు	ప్రోవు	తంతువు,గుట్ట
ప్రోగు	ప్రోవు ప్రోఁక	వక్క,గుంపు
ప్లవము	ప్లవగము ప్లవంగము,ప్లవంగమము	కోఁతి,కప్ప
ప్లవాక	ప్లవిక	ఓడలుమొదలగునవి
ప్లిహ	ప్లీహ	బొమ్మలోనెడమవైపు మాంసము
ప్లోషము	ప్రోషము	కాలుట,కాల్చుట

ఫ

ఫణ	ఫణము	పాముపడిగె
ఫణిజ్ఝకము	ఫణిర్ఝకము	మరువము
ఫలకము	ఫలము	డాలు
ఫలవంతము	ఫలవతి	పండ్లచెట్టు
ఫలి	ఫలినము	పండినచెట్టు
ఫలిని	హాలిని	సాఁగేటిచాలుకూర, వెన్నవెదురుకూర
ఫల్గునము	ఫాల్గునము,ఫాల్గునికము	ఒకమాసము
ఫాలము	భాలము	నొసలు
ఫిదిరము	ఫిదురము,భిదిరము,భిదురము, ఫిది భిది ఫిదువు,భిదువు	వజ్రాయుధము
ఫేరువు	ఫేరవము	నక్క
ఫేల	ఫేలి	తినఁగామిగిలినయన్నము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
	బ	
బంగారము	బంగారు,బంగరము,బంగరు	సువర్ణము
బండరువు	బండరము బండారము	భండారము
బందియ	బందె	ఖైదుకొట్టు
బందుగుఁడు	బందువు బందువుఁడు	చుట్టము
బంధుఁడు	బంధువు బాంధవుఁడు	సగోత్రికుఁడు
బంధుకము	బంధూకము	మంకెనవేఁగిసచెట్టు
బంధురము	బంధూరము	వంగినది
బకము	వకము	కొక్కెరకొంగ
బకము	బుకము	ఒక పువ్వు
బజాఱము	బాజాఱము	వ్యభిచారము
బటాకబయలు	బటాబయలు బట్టబయలు	బాగనబైలు
బట్టుగాఁడు	బట్టిగాఁడు	గొరవంక
బట్టులు	బట్లు,బట్టువారు	భట్లు
బడిశము	బలిశము బడిశ బడిశి	గాలము
బడుగు	బడువు	చిక్కినవాఁడు
బడువ	బాడువ	పల్లపుభూమి
బత్తడిక	బత్తళి,బత్తళిక	అంబులపొది
బత్తియము	బత్తెము,బత్తి	కూలి [చెట్టు
బదనిక	బవనిక,వదనిక	చెట్టుపైఁబుట్టువేఱొక
బద్ద	బ్రద్ద బద్దర బ్రద్దర	తునుక
బద్దియ	బద్దె	వాసస్సు
బన్నసరము	బన్నసరి	పంచసరము
బమ్మచారి	బమ్మసారి	వటుఁడు
బయలు	బయిలు బైలు	ఆకాశము,వెలితావు
బరాబరి	బరాబరిక	అవధానము
బరువు	బలువు	భారము
బర్హము	పమ్పము,బర్హపుమ్పము బర్హిపుమ్పము	మాచిపత్రి,పచ్చాకు
బర్హి	బర్హిణము	నెమలి
బర్హి	బర్హిస్సు బర్హిశ్శుష్మ బర్హిశ్శుష్మము	అగ్ని
బలాక	వలాక	ఆఁడుకొక్కెర
బలాహకము	వలాహకము	మబ్బు
బలారి	బలారుఁడు	ఇంద్రుఁడు
బలిధ్వంసి	బలిధ్వంసుఁడు	విష్ణువు
బలిమికాఁడు	బలియుఁడు,బలిసినవాఁడు	బలవంతుఁడు
బలుపు	బలితము	బలము

(శబ్దము)	(రూపాంతరము)	(టీక)
బల్లెము	బల్లియము	పొడుగు నాయుధము
బళా	బళారె బళారే,బళి బళిర బళిరయ్య బళి రా,బళిరె,బళీరె,బళీరే,బళిరే,బళీ	మెప్పుతెల్పుమాట
బవిసి	బయిసి,బైసి బగిసి	భాగ్యము
బవిసెన	బవిసెన,బయిసెన,బైసెన,బవిసనము	వీణాబంధనము
బసవఁడు	బసవన,బసవన్న	వృషభము
బస్తకము	బాస్తకము	రిమాకరలక్షణము
బహుద	బాహుద	ఒకయేఱు
బహు	బహుళ	ఎచ్చు
బాఁకి	బాఁకీ	భుక్తిశేషము
బాడబము	బాడవము,బడబము బాడాబము	నీటిచిచ్చు
బాడబుఁడు	బాడవుఁడు	బ్రాహ్మణుఁడు
బాడబ్యము	బాడవ్యము	బ్రాహ్మణసంఘము
బాడిత	బాడిస,బాడిసె	వడ్రంగిపనిముట్టు
బాణ	బాణము	నల్లపూలగోరింట
బాతు	బాతువు	ఒకపక్షి
బాపఁడు	బాపనుఁడు,బాపనయ్య,బాపనవాఁడు	బ్రాహ్మణుఁడు
బారంగి	గంటుబారంగి	ఒకమందుదినుసు
బారిజేము	బారిదము బారిసము,బాడిగము, బాడిద వారిజేము,వారిదము	ఒకచెట్టు
బావురు	బావురుపిల్లి,బావురుగాఁడు	పెద్దపిల్లి
బాహ	బాహువు	బుజము
బాహాటము	బాహాటము	ప్రమరము
బాహ్లికము	బాహ్లీకము	ఒకదేశము,గుఱ్ఱము,ఇంగువ,కుంకుమ
బాహ్లికుఁడు	బాహ్లీకుఁడు	ఒకరాజు
బికారి	బికాళి,బికాసి,బికిరాలమారి	వికారి,బిచ్చగాఁడు
